# పెన్ పవర్

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 118 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 3 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :118 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 3 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## సోమనాథ ఆలయానికి రూ.5 కోట్ల విరాళం ఇచ్చిన ముఖేశ్ అంబానీ

- కుటుంబంతో కలిసి పరమేశ్వరుడిని దర్శించుకున్న రిలయన్స్ ఛైర్మన్
- ప్రత్యేక పూజలు చేసిన ముఖేశ్ అంబానీ కుటుంబం
- ప్రతి సంవత్సరం ఆరంభంలో దర్శించుకుంటున్న ముఖేశ్ కుటుంబం



పెన్ పవర్ డెస్క్:రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేశ్ అంబానీ గుజరాత్‌లోని సోమనాథ దేవాలయా

వివరాలు 2లో..

## శంషాబాద్‌లో కమ్ముకున్న పొగమంచు.. విశాఖ సహా 10 విమాన సర్వీసులు రద్దు

- శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం
- ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి విమానాలు రద్దు
- జాతీయ రహదారులపై దట్టమైన పొగ అలుముకోవడంతో ఢీకొన్న వాహనాలు



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోం ది. హైదరాబాద్ నగరంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో శంషాబాద్‌లోని రాజీవ్

వివరాలు 2లో..

## కోనసీమ జిల్లా కలెక్టర్ కు తప్పిన ప్రమాదం...

- కోనసీమలో బోటు రేస్ ట్రయల్ రన్‌లో అపశ్రుతి
- అదుపుతప్పి బోల్తాపడ్డ కలెక్టర్ మహేశ్ కుమార్ బోటు
- గోదావరి నీటిలో పడిపోయిన కలెక్టర్.. రక్షించిన సిబ్బంది
- లైఫ్ జాకెట్ ధరించడంతో తప్పిన పెను ప్రమాదం
- సంక్రాంతి డ్రాగన్ బోట్ ఫెస్టివల్ ఏర్పాట్ల పరిశీలనలో ఈ ఘటన



పెన్ పవర్ డెస్క్:అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేశ్ కుమార్‌కు శుక్రవారం ఉదయం తృటిలో పెను ప్రమాదం తప్పింది. సంక్రాంతి సంబరాల కోసం నిర్వహిస్తున్న బోటు రేస్ ట్రయల్ రన్‌లో ఆయన ప్రయాణిస్తున్న బోటు అదుపుతప్పి గోదావరిలో బోల్తా పడింది. అయితే, ఆయన లైఫ్ జాకెట్ ధరించి ఉండటంతో సురక్షితంగా బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే.. ఆత్రేయపురం మండలం

వివరాలు 2లో..

## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ



- ఏపీ, తెలంగాణ మధ్య నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కమిటీ
- సీడబ్ల్యూసీ ఛైర్మన్ నేతృత్వంలో పనిచేయనున్న నిపుణుల బృందం
- గతేడాది జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం
- కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 గడువును పొడిగించిన కేంద్రం
- పెండింగ్ ప్రాజెక్టులు, నీటి పంపిణీపై కమిటీ సమగ్ర అధ్యయనం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య దశాబ్దకాలంగా కొనసాగుతున్న కృష్ణా, గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఓ ఉన్నతస్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఛైర్మన్ ఈ కమిటీకి అధ్యక్షత వహిస్తారు. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) ఛైర్మన్లు, జాతీయ జల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) చీఫ్ ఇంజినీర్‌తో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల

వివరాలు 2లో..

# దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3శాతం వాటా ఏపీదే

- ఏపీ నెంబర్ వన్ అంటూ 'ఫోర్బ్స్' కథనం... మంత్రి నారా లోకేశ్ స్పందన
- 'ఫోర్బ్స్ ఇండియా' నివేదికపై స్పందించిన మంత్రి నారా లోకేశ్
- ఇదే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అంటూ ట్వీట్
- దేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఏపీకి అగ్రస్థానం
- FY26లో 25.3 శాతం వాటాతో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్
- తర్వాతి స్థానాల్లో ఒడిశా, మహారాష్ట్ర ఉన్నాయని తెలిపిన ఫోర్బ్స్



పెన్ పవర్ డెస్క్:ప్రతిష్ఠాత్మక బిజినెస్ మ్యాగజైన్ 'ఫోర్బ్స్ ఇండియా' ప్రచురించిన ఓ కథనంపై ఏపీ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఆంధ్రప్రదేశ్ కేవలం పోటీ పడటం లేదని, అందరినీ అధిగమించి ముందుకు దూసుకెళుతోందని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచిందని 'ఫోర్బ్స్ ఇండియా' తన నివేదికలో వెల్లడించింది. ఈ మేరకు బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికను ఉటంకిస్తూ ఓ కథనం వెలువరించింది.

**ఆ కథనం ప్రకారం...**

పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే సరికొత్త చరిత్ర సృష్టించింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా వచ్చిన ప్రతిపాదిత పెట్టుబడులలో ఏకంగా 25.3% వాటాను కైవసం చేసుకుని అగ్రగామిగా నిలిచింది. ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంక్ ఆఫ్ బరోడా విడుదల చేసిన తాజా నివేదిక ఈ విషయాన్ని స్పష్టం చేసింది. పెట్టుబడుల స్వీకరణలో ఒడిశా (13.1%), మహారాష్ట్ర (12.8%) వంటి పారిశ్రామిక రాష్ట్రాలను వెనక్కి నెట్టి ఏపీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. భారతదేశ పారిశ్రామిక, పెట్టుబడుల గమనంలో కీలక మార్పు చోటుచేసుకుంటోందని, వృద్ధి ఇప్పుడు తూర్పు, దక్షిణ రాష్ట్రాల వైపు మళ్లుతోందని ఈ నివేదిక సూచిస్తోంది.

నివేదిక ప్రకారం, ఈ ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ. 26.6 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు ప్రతిపాదనకు వచ్చాయి. ఇది గతేడాది ఇదే సమయంతో పోలిస్తే 11.5% అధికం. ఇందులో సింహభాగం, అంటే 51.2% పెట్టుబడులు కేవలం ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్రలోనే కేంద్రీకృతమయ్యాయి. ఈ మూడింటిలోనూ ఏపీ తిరుగులేని ఆధిపత్యంతో మొదటి స్థానంలో నిలవడం విశేషం.

**లోకేశ్ ఏమన్నారంటే...!**

ఈ అద్భుతమైన విజయంపై రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు ఇతరులను అందుకోవడం లేదు, వారిని దాటి ముందుకు దూసుకుపోతోంది. స్థిరమైన సంస్కరణలు, నిర్ణయాలు తీసుకోవడంలో వేగం, పెట్టుబడిదారులకు స్పష్టమైన భరోసా ఇవ్వడం వల్లే ఈ అసాధారణ ఫలితం సాధ్యమైంది. పారదర్శకమైన విధానాలతో కూడిన వాతావరణాన్ని సృష్టించడం, పరిశ్రమలకు పెద్దపీట వేయడం, చెప్పిన హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంపైనే మా ప్రభుత్వం దృష్టి సారించింది" అని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారుల స్నేహపూర్వక పాలన, అనుమతులలో వేగం, రంగాల వారీగా ప్రత్యేక విధానాలు, మౌలిక సదుపాయాలపై భారీగా దృష్టి పెట్టడమే ఈ విజయానికి కారణమని ప్రభుత్వం విశ్లేషిస్తోంది. ముఖ్యంగా ఓడరేవులు, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్, ఇంధన, డిజిటల్ రంగాలలో మౌలిక వసతులను బలోపేతం చేయడం కలిసొచ్చింది. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులతో ప్రభుత్వం నిరంతరం జరుపుతున్న చర్చలు, స్థిరమైన విధానాలు, వేగవంతమైన

వివరాలు 2లో..

## చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం

- ఉపాధి హామీపై కేంద్రం కుట్ర పన్నుతోందని షర్మిల ఆరోపణ
- సీఎం చంద్రబాబు ఏమీ మాట్లాడడం లేదంటూ తీవ్ర విమర్శలు
- 'జీ రామ్ జీ' చట్టంతో రాష్ట్రంపై రూ.4,500 కోట్ల భారం పడుతుందని వెల్లడి
- మోదీ చేతిలో చంద్రబాబు తోలుబొమ్మలా మారారంటూ ఘాటు వ్యాఖ్యలు
- కొత్త చట్టాన్ని రద్దు చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కూటమికి డిమాండ్



వివరాలు 2లో..

## జోగి రమేశ్ కు మళ్లీ కస్టడీ... భార్య, కుమారుడికి నోటీసులు

- జోగి రమేశ్ కు బిగుస్తున్న కేసుల ఉచ్చు
- జోగి సోదరులను మరోసారి కస్టడీలోకి తీసుకున్న పోలీసులు
- విజయవాడ జిల్లా జైలులో ఉన్న జోగి



పెన్ పవర్ డెస్క్:నకిలీ మద్యం తయారీ కేసులో మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ కు సంబంధించిన దర్యాప్తు మరింత వేగం పుంజుకుంది. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న జోగి రమేశ్, ఆయన సోదరుడు రాములును ప్రత్యేక దర్యాప్తు బృందం (SIT) మరోసారి కస్టడీలోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం వారిద్దరినీ అధికారికంగా కస్టడీలోకి తీసుకున్న సిట్ అధికారులు,

వివరాలు 2లో..

## పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన కన్నుమూత

- విశాఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మాజీ ఎమ్మెల్యే సుమన మృతి
- 1983లో టీడీపీ తరఫున తొలిసారి ఎమ్మెల్యేగా విజయం
- ఆమె మృతి పట్ల పలువురు నేతలు, కార్యకర్తలు సంతాపం



పెన్ పవర్ డెస్క్:పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ నేత గంటెల సుమన (68) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, విశాఖపట్నంలోని కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆమె మృతితో పాయకరావుపేట

వివరాలు 2లో..

## సీఎం చంద్రబాబు మరో కీలక నిర్ణయం



పెన్ పవర్ డెస్క్:వ్యక్తుల బొమ్మ లేకుండా రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఒకరోజు పాల్గొనాలని నిర్ణయించారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీపై శుక్రవారం వర్చువల్‌గా సమీక్షా సమావేశం నిర్వహించారు. రీ సర్వే పూర్తైన గ్రామాల పరిధిలో 22 లక్షల కొత్త పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల చేతుల మీదుగా

వివరాలు 2లో..

## ఆర్థిక సంక్షోభం...

### ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చిన డొనాల్డ్ ట్రంప్

- ఇరాన్‌లో నిరసనకారుల పట్ల భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ట్రంప్ ఆగ్రహం
- శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దన్న ట్రంప్
- వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని హెచ్చరిక
- ట్రంప్ జోక్యంపై తీవ్రంగా స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ సీనియర్ సలహాదారు



వివరాలు 2లో..

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ...

### తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన కీలక నేత



- డీజీపీ ఎదుట లొంగిపోయిన మావో నేత బర్సే దేవా
- హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోలకు భారీ ఎదురుదెబ్బ
- హిడ్మా, బర్సేలది ఒకే గ్రామం

పెన్ పవర్ డెస్క్:ఇప్పటికే అనేక సమస్యలను ఎదుర్కొంటున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. గత కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్న సమస్యలు, ఎన్‌కౌంటర్లు,

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### ఉక్కుకు ఊపిరిపోసిన బ్రహ్మప్రకాష్

భారత శాస్త్రసాంకేతిక చరిత్రలో మెటలర్జీ అనే విభాగానికి స్పష్టమైన దిశ, స్వరూపం ఇచ్చిన అరుదైన మహనీయుడు డాక్టర్ బ్రహ్మ ప్రకాష్. ఆధునిక భారత లోహ విజ్ఞానానికి పునాది వేసిన శాస్త్రవేత్తగా, పరిశోధనను పరిశ్రమలతో అనుసంధానించిన దార్శనికుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచింది. 1984 జనవరి 3న ఆయన పరమపదించినప్పటికీ, భారత ఉక్కు పరిశ్రమ, లోహ పరిశోధన సంస్థలు, శాస్త్రీయ సంప్రదాయాల రూపంలో ఆయన వారసత్వం నేటికీ జీవిస్తోంది. డాక్టర్ బ్రహ్మ ప్రకాష్ 1907 ఆగస్టు 26న అప్పటి పంజాబ్ రాష్ట్రంలోని ముల్తాన్‌లో జన్మించారు. చిన్నతనం నుంచే గణితం, భౌతికశాస్త్రాల పట్ల అపూర్వమైన ఆసక్తి కనబరిచిన ఆయన, ప్రతిభావంతుడైన విద్యార్థిగా గుర్తింపు పొందారు. ఉన్నత విద్య కోసం ఇంగ్లాండ్ వెళ్లిన బ్రహ్మ ప్రకాష్, ప్రపంచ ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో మెటలర్జీలో డాక్టరేట్ సాధించారు. ఆ కాలంలోనే లోహాల సూక్ష్మ నిర్మాణం, భౌతిక రసాయన లక్షణాలు, పారిశ్రామిక వినియోగాలపై లోతైన పరిశోధనలు చేసి అంతర్జాతీయ శాస్త్రీయ వర్గాల్లో పేరు సంపాదించారు. విదేశాల్లో ఉన్నత హోదాలు, ఆకర్షణీయ అవకాశాలు ఉన్నప్పటికీ, స్వదేశ సేవే జీవిత లక్ష్యంగా బ్రహ్మ ప్రకాష్ భారత్‌కు తిరిగొచ్చారు. అప్పటి భారతదేశం పారిశ్రామికంగా వెనుకబడి ఉన్న పరిస్థితుల్లో, దేశ అభివృద్ధికి శాస్త్ర సాంకేతికతే ఆధారమని ఆయన గట్టిగా విశ్వసించారు. ముఖ్యంగా ఉక్కు, లోహ పరిశ్రమలు లేకుండా మౌలిక వసతుల నిర్మాణం, రక్షణ రంగం, యంత్ర పరిశ్రమలు అభివృద్ధి సాధ్యం కాదని ఆయన స్పష్టంగా గ్రహించారు. ఈ దృక్పథమే ఆయన జీవిత కార్యాచరణకు మార్గదర్శకంగా నిలిచింది. 1950లలో భారత ప్రభుత్వం స్థాపించిన నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీ (ఎన్ఎంఎల్)కు తొలి డైరెక్టర్‌గా డాక్టర్ బ్రహ్మ ప్రకాష్ నియమితులయ్యారు. జంషెడ్‌పూర్ కేంద్రంగా పనిచేసిన ఈ సంస్థ ఆయన నాయకత్వంలో దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక పరిశోధనా కేంద్రంగా ఎదిగింది. ఉక్కు, అల్యూమినియం, తామ్రం, మిశ్రమ లోహాలపై విస్తృత పరిశోధనలు చేపట్టి, దేశీయ పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎన్ఎంఎల్ అందించింది. అప్పటివరకు విదేశాలపై ఆధారపడిన ఉక్కు తయారీ సాంకేతికతలో స్వావలంబన దిశగా భారత్ ముందడుగు వేయడంలో బ్రహ్మ ప్రకాష్ కీలక పాత్ర పోషించారు. ఉక్కు పరిశ్రమ అభివృద్ధిలో ఆయన కృషి గణనీయమైనది. భిలాయ్, దుర్గాపూర్, రూర్కెలా వంటి ప్రభుత్వ రంగ ఉక్కు కర్మాగారాలకు అవసరమైన లోహ సాంకేతిక సూచనలు, పరిశోధన ఫలితాలు ఎన్ఎంఎల్ ద్వారా అందాయి. లోహాల నాణ్యత పెంపు, వ్యయ తగ్గింపు, దేశీయ ముడి పదార్థాల వినియోగంపై ఆయన చేసిన అధ్యయనాలు పారిశ్రామిక ఉత్పత్తిని గణనీయంగా పెంచాయి. ఈ కారణంగా బ్రహ్మ ప్రకాష్‌ను "ఉక్కుకు ఊపిరిపోసిన శాస్త్రవేత్త"గా అభివర్ణిస్తారు. డాక్టర్ బ్రహ్మ ప్రకాష్ శాస్త్రవేత్తగా మాత్రమే కాకుండా, విజనరీ నిర్వాహకుడిగా కూడా ప్రత్యేక గుర్తింపు పొందారు. పరిశోధన ప్రయోగశాలలకే పరిమితం కాకుండా, పరిశ్రమలు, ప్రభుత్వ విధానాలతో అనుసంధానమవ్వాలన్నది ఆయన నమ్మకం. "శాస్త్రం ప్రజల జీవితాలను మార్చగలగాలి" అనే సిద్ధాంతాన్ని ఆయన తన జీవితమంతా అమలు చేశారు. రక్షణ రంగం, అణుశక్తి కార్యక్రమాలు, భారీ యంత్ర పరిశ్రమలకు అవసరమైన ప్రత్యేక లోహాల అభివృద్ధిలో ఆయన మార్గదర్శకత్వం కీలకంగా నిలిచింది. అంతర్జాతీయ స్థాయిలో కూడా డాక్టర్ బ్రహ్మ ప్రకాష్‌కు విశేష గుర్తింపు లభించింది. యునెస్కో, ఐక్యరాజ్యసమితి వంటి సంస్థల శాస్త్రీయ కమిటీల్లో సభ్యుడిగా పనిచేశారు. ఆసియా, ఆఫ్రికా దేశాల్లో మెటలర్జీ అభివృద్ధిపై సలహాదారుడిగా వ్యవహరించారు. అనేక అంతర్జాతీయ జర్నల్స్‌లో ఆయన ప్రచురించిన పరిశోధనా పత్రాలు భారత శాస్త్రీయ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేశాయి. భారత ప్రభుత్వం ఆయన సేవలను గౌరవిస్తూ 1958లో "పద్మభూషణ్" పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఇది ఒక వ్యక్తికి ఇచ్చిన గౌరవమే కాకుండా, భారత మెటలర్జీ రంగానికి లభించిన గుర్తింపుగా భావించాలి. అంతేకాకుండా, దేశవిదేశాల అనేక విశ్వవిద్యాలయాలు ఆయనకు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయి. వినయం, క్రమశిక్షణ, దేశభక్తి డాక్టర్ బ్రహ్మ ప్రకాష్ జీవితంలోని ప్రధాన లక్షణాలు. యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహించడం, పరిశోధనలో నాణ్యతకు రాజీ పడకపోవడం ఆయన నిత్యకర్తవ్యంగా భావించారు. ఆయన శిక్షణ పొందిన అనేక మంది శాస్త్రవేత్తలు తరువాత కాలంలో సీఎస్ఐఆర్, రక్షణ పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాల్లో కీలక బాధ్యతలు చేపట్టి దేశానికి సేవలందించారు. 1984 జనవరి 3న డాక్టర్ బ్రహ్మ ప్రకాష్ కన్నుమూయడంతో ఒక మహనీయుడి శారీరక జీవితం ముగిసినా, ఆయన ఆలోచనలు, నిర్మించిన సంస్థలు, శాస్త్రీయ సంప్రదాయం ఇంకా జీవించి ఉన్నాయి. నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీ, భారత ఉక్కు పరిశ్రమలో సాధించిన సాంకేతిక స్వావలంబన, పరిశోధన పరిశ్రమల అనుసంధానం? ఇవి అన్నీ ఆయన అందించిన చిరస్థాయి కానుకలు. ఈ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బ్రహ్మ ప్రకాష్‌ను స్మరించుకోవడం అంటే కేవలం ఒక శాస్త్రవేత్తను తలుచుకోవడం కాదు; శాస్త్రాన్ని దేశాభివృద్ధికి అంకితం చేయాలన్న ఉన్నత ఆదర్శాన్ని గుర్తు చేసుకోవడమే. ఆయన జీవితం నేటి తరానికి స్పష్టమైన సందేశం ఇస్తుంది. శాస్త్రం జ్ఞానానికే కాదు, జాతి భవిష్యత్తుకు బలమైన పునాది కావాలి.

## సీఎం చంద్రబాబు మరో కీలక నిర్ణయం

- మొదటి పేజి తరువాయి

పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ జరిగింది. 9వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. కాగా, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూహక్కుపత్రాల్లో మాజీ సీఎం జగన్ ఫొటోను తొలగించి గతంలో మాదిరిగానే ప్రభుత్వ రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయాలని నిర్ణయించింది. మ్యుటేషన్ పూర్తయిన వారికి ఇవ్వడం ప్రారంభించారు. ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలు జిల్లాకు ఇప్పటివరకు 1.50 లక్షలు వచ్చాయి. తప్పులు లేకుండా ఆ వివరాలను వెబ్‌ల్యాండ్‌లో సరిపోల్చుతున్నారు. తొలుత 90 వేల పుస్తకాలు పంపిణీ చేయనున్నట్లు డీఆర్వో సీతారామమూర్తి తెలిపారు.

# దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25.3శాతం వాటా ఏపీదే

- మొదటి పేజి తరువాయి

పాలన కారణంగా తయారీ, పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మౌలిక సదుపాయాల రంగాలలో భారీ పెట్టుబడులు తరలివస్తున్నాయి."వచ్చే ప్రతి పెట్టుబడి క్షేత్రస్థాయిలో ఫ్యాక్టరీలు, ఉద్యోగాలు, మన ప్రజలకు ఆర్థిక అవకాశాలుగా మారాలి. పెట్టుబడిదారులతో దీర్ఘకాలిక భాగస్వామ్యాలను నిర్మించడం, ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం కొనసాగిస్తాం" అని నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. ఈ ప్రదర్శనతో, భారతదేశ తదుపరి పారిశ్రామిక వృద్ధికి ఆంధ్రప్రదేశ్ ఒక కీలక చోదకశక్తిగా, పోటీతత్వ పాలనకు ఒక ప్రమాణికంగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.

# చంద్రబాబు మౌనంగా ఉండడం దారుణం

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపైనా, కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై (NREGA) కేంద్రం కుట్రలు చేస్తుంటే, సీఎం చంద్రబాబు మౌనంగా ఉండటం దారుణమని ఆమె మండిపడ్డారు. బీజేపీ తెస్తున్న నల్ల చట్టాలకు రాష్ట్ర ప్రభుత్వం చప్పట్లు కొట్టడం అత్యంత సిగ్గుచేటని విమర్శించారు.షర్మిల మాట్లాడుతూ, "గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఊతమిచ్చింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దేశంలోనే తొలి జాబ్ కార్డును మన రాష్ట్రంలోనే అందించాం. ఈ పథకం ద్వారా ఏటా 80 లక్షల మంది పేదలకు ఉపాధి హక్కుగా మారింది" అని వెల్లడించారు. దేశంలోనే ఈ పథకాన్ని సమర్థంగా వినియోగించుకుంటున్న రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిసినా, కేంద్రం 'జీ రామ్ జీ' పేరుతో కొత్త చట్టం తీసుకొచ్చి దానికి గండి కొడుతోందని ఆరోపించారు. ఈ అక్రమ చట్టంతో రాష్ట్రంపై ఏటా రూ.4,500 కోట్ల భారం పడుతుందని, ఈ నిజాన్ని తెలిసి కూడా చంద్రబాబు ఏమీ మాట్లాడకుండా ఉండడం బాధాకరమన్నారు.

"గోరుచుట్టుపై రోకలి పోటులా ఈ కొత్త చట్టం మారింది. ఇప్పటికే ప్రతినెలా జీతాలు ఇవ్వడానికే అప్పులు చేసే ప్రభుత్వం, ఈ పథకానికి అవసరమైన 40 శాతం నిధులను ఎక్కడి నుంచి తెస్తుంది?" అని షర్మిల ప్రశ్నించారు. నిరుద్యోగంలో నంబర్ వన్‌గా ఉన్న రాష్ట్రంలో ఉపాధికి ఉరి పెడుతుంటే ప్రజలకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. "మీరు రాష్ట్రానికి ముఖ్యమంత్రా లేక మోదీ చేతిలో తోలుబొమ్మనా?" అని చంద్రబాబును ఉద్దేశించి ఆమె ఘాటుగా వ్యాఖ్యానించారు. ఉపాధి హామీ పథకానికి ఊపిరి తీస్తున్న 'జీ రామ్ జీ' చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కూటమి పార్టీలను ఆమె కోరారు. పాత నరేగా చట్టాన్ని పునరుద్ధరించేలా బేషరతుగా మద్దతు పలకాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, కూటమి పార్టీల నిర్లక్ష్యాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఎండగడుతుందని షర్మిల హెచ్చరించారు.

# ఆర్థిక సంక్షోభం...

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఇరాన్‌లో నిరసనకారులపై అక్కడి భద్రతా దళాలు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేపడుతున్న వారిపై కాల్పులు జరపవద్దని, అలాంటి వారిని అమెరికా కాపాడుతుందని అన్నారు.శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న వారిని లక్ష్యంగా చేసుకుంటే అమెరికా చూస్తూ ఊరుకోదని ఆయన అన్నారు. అమెరికా అన్నింటికీ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.ట్రంప్ హెచ్చరికలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ సీనియర్ సలహాదారుడు అలీ లారిజాని తిప్పికొట్టారు. ఈ వ్యవహారంలో అమెరికా జోక్యం అవసరం లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. అమెరికా జోక్యం చేసుకుంటే ఆ ప్రాంతమంతా ఘర్షణలకు దారితీస్తుందని వ్యాఖ్యానించారు. తమ జాతీయ భద్రత రెడ్ లైన్ వంటిదని, దీనిని పరీక్షించాలనుకోవడం సాహసమే అవుతుందని అన్నారు. దేశంలో ధరలు

పెరగడంతో పాటు కరెన్సీ విలువ పడిపోయింది. ఇరాన్ ఆర్థిక పరిస్థితి క్షీణించింది. దీంతో దేశంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. పలు ప్రాంతాల్లో నిరసనకారులు పోలీసుల కార్లకు నిప్పంటించారు. పలు ప్రాంతాల్లో భద్రతా దళాలు కాల్పులు జరపడంతో పలువురు ప్రాణాలు కోల్పోగా, అనేకమంది గాయపడ్డారు.

# సోమనాథ ఆలయానికి రూ.5 కోట్ల విరాళం ఇచ్చిన ముఖేశ అంబానీ

- మొదటి పేజి తరువాయి

నికి రూ.5 కోట్ల విరాళం అందజేశారు. ముఖేశ్ అంబానీ శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. అక్కడ జ్యోతిర్లింగ స్వరూపుడైన పరమేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖేశ్ అంబానీతో పాటు ఆయన భార్య నీతా అంబానీ, కుమారుడు అనంత్ అంబానీ కూడా సోమనాథ్ ఆలయాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ వారు ఆలయానికి చేరుకున్నారు. అంబానీ కుటుంబం ప్రతి సంవత్సరం ఆరంభంలో సోమనాథ్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేస్తోంది. గత సంవత్సరం కూడా వారు ఆ పరమేశ్వరుడిని దర్శించుకున్నారు.

# పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన కన్నుమూత

- మొదటి పేజి తరువాయి

నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

గంటెల సుమన 1983లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆవిర్భావం తర్వాత జరిగిన ఎన్నికల్లో పాయకరావుపేట (ఎస్సీ రిజర్వ్‌డ్) నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తన పదవీకాలంలో 1984లో నక్కపల్లిలో బాలికల కోసం గురుకుల పాఠశాల ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి అదే స్థానం నుంచి రెండుసార్లు పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం రాజకీయాలకు దూరంగా ఉన్న ఆమె, ప్రస్తుతం టీడీపీలోనే కొనసాగుతున్నారు. సుమన మరణ వార్త తెలియగానే పలువురు రాజకీయ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజల సందర్శనార్థం ఆమె భౌతికకాయాన్ని విశాఖ అక్కయ్యపాలెంలోని ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో ఉంచారు. ఆమె స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## జోగి రమేశ్ కు మళ్లీ కస్టడీ... భార్య, కుమారుడికి నోటీసులు

- మొదటి పేజి తరువాయి

మూడు రోజుల పాటు లోతైన విచారణ చేపట్టనున్నారు.

ఇబ్రహీంపట్నం ప్రాంతంలో నకిలీ మద్యం తయారీ, సరఫరాకు సంబంధించిన కేసులో ఇప్పటికే జోగి బ్రదర్స్‌ను సిట్ అధికారులు ఒకసారి ప్రశ్నించిన విషయం తెలిసిందే. అయితే అప్పటి విచారణలో వెలుగులోకి రాని కీలక అంశాలు, మరికొందరు వ్యక్తులతో ఉన్న సంబంధాలు, నిధుల లావాదేవీలపై స్పష్టత కోసం రెండోసారి కస్టడీ అవసరమని అధికారులు భావించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జోగి రమేశ్, రాములు ఇద్దరూ రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు.ఈ కేసుకు సంబంధించి మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. జోగి కుటుంబ సభ్యులకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. జోగి రమేశ్ అరెస్టు సమయంలో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లిన సందర్భంలో అక్కడ జరిగిన ఘటనలపై నమోదు చేసిన కేసులో భాగంగా, ఆయన భార్యతో పాటు కుమారుడికి సీఆర్‌పీసీ 41ఏ కింద నోటీసులు అందజేశారు. ఆసుపత్రిలో అద్దాలు ధ్వంసం చేయడం, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారనే ఆరోపణలతో ఈ కేసు నమోదు అయ్యింది.మరోవైపు, నకిలీ మద్యం కుంభకోణం కేసులో నిందితుల రిమాండ్ వ్యవధి కూడా పొడిగించారు. ఈరోజు రిమాండ్ గడువు ముగియడంతో నిందితులను విజయవాడ జిల్లా జైలు నుంచి కోర్టుకు తరలించారు. వాదనలు విన్న న్యాయస్థానం ఈ నెల 16వ తేదీ వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం నిందితులను తిరిగి జిల్లా జైలుకు తరలించారు.

## ఏపీ, తెలంగాణ మధ్య నీటి పంచాయితీల కోసం ప్రత్యేక కమిటీ

- మొదటి పేజి తరువాయి

శాఖల ఉన్నతాధికారులు ఇందులో సభ్యులుగా ఉంటారు.గతేడాది జులైలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని చర్చించారు. ఇటీవల డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం తమ ప్రతినిధులను నామినేట్ చేయడంతో కమిటీ ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది.ఇరు రాష్ట్రాల మధ్య నీటిని సమానంగా పంచడం, పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, కొత్త ప్రతిపాదనలు వంటి కీలక అంశాలపై ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి, పరిష్కార మార్గాలను సూచిస్తుంది. ఇదే సమయంలో, కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 (కేడబ్ల్యూడీటీ-2) గడువును కూడా కేంద్రం 2026 జులై వరకు పొడిగించింది.

## శంషాబాద్‌లో కమ్ముకున్న పొగమంచు.. విశాఖ సహా 10 విమాన సర్వీసులు రద్దు

- మొదటి పేజి తరువాయి

గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన 10 విమానాలను రద్దు చేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా విశాఖపట్నంతో పాటు ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి వెళ్లవలసిన విమాన సర్వీసులను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం తీసుకుంది.తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రెండు మూడు రోజులుగా పొగమంచు కమ్ముకుంటోంది. ఈరోజు హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారులపై కూడా దట్టమైన పొగ మంచు అలుముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పొగమంచు కారణంగా హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై పలు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. శంషాబాద్ నుంచి సుమారు 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది.

## కోనసీమ జిల్లా కలెక్టర్ కు తప్పిన ప్రమాదం...

- మొదటి పేజి తరువాయి

పులిదిండి వద్ద సంక్రాంతి సందర్భంగా 'సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ డ్రాగన్ బోట్ ఫెస్టివల్' నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు వెళ్లిన కలెక్టర్ మహేశ్ కుమార్, ట్రయల్ రన్‌లో భాగంగా స్వయంగా ఒక కయాక్‌ను నడిపారు. ఈ క్రమంలో బోటు అదుపుతప్పి బోల్తా కొట్టడంతో ఆయన నీటిలో పడిపోయారు.

వెంటనే అప్రమత్తమైన గజ ఈతగాళ్లు, సహాయక సిబ్బంది మరో బోటులో ఆయన వద్దకు చేరుకుని సురక్షితంగా ఒడ్డుకు తీసుకొచ్చారు. ఈ ఘటనతో అధికారులు, స్థానికులు కాసేపు ఆందోళనకు గురైనప్పటికీ, కలెక్టర్ క్షేమంగా ఉండటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కాగా, డ్రాగన్ బోట్ ఫెస్టివల్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ మీనా, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కూడా పాల్గొన్నారు. ఈ ఘటన అనంతరం ట్రయల్ రన్‌ను యథావిధిగా కొనసాగించారు. జనవరి 11 నుంచి 13 వరకు ఈ బోటింగ్ పోటీలు జరగనున్నాయి.

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ...

- మొదటి పేజి తరువాయి

నేతల ఆరోగ్య సమస్యలు, అంతర్గత గ్రూపు సమస్యలు ఇప్పటికే పార్టీని బలహీనపరి చాయి. ఈ సంక్షోభంలో మరో కీలక మావోయిస్టు నేత బర్సే దేవా ఈ రోజు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో పోలీసుల ఎదుట లొంగిపోయారు.బర్సే దేవా మావోయిస్టు గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తూ, పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న నేత. ముఖ్యంగా ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కీలక నేత హిడ్మా మరణించిన తర్వాత, పార్టీకి అవసరమైన ఆయుధాలు, వ్యూహాలు, రక్షణ కార్యకలాపాలన్నింటిని బర్సే దేవా చూసుకుంటున్నారని పోలీసులు తెలిపారు. బర్సే దేవా, హిడ్మా ఒకే గ్రామానికి చెందినవారని, దీంతో మావోయిస్టు పార్టీలో ఆయన పాత్ర మరింత కీలకమని విశ్లేషకులు చెబుతున్నారు.పోలీసులకి లొంగిన తర్వాత, బర్సే దేవా దగ్గర మౌంటెన్ ఎల్ఎంజీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆయన పర్యవేక్షించిన మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ సభ్యులు కూడా పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ పరిణామంతో, మావోయిస్టు పార్టీకి కీలకంగా నిలిచిన నాయకత్వ వ్యవస్థలో పెద్ద గ్యాప్ ఏర్పడింది.

రేపు బర్సే దేవాను మీడియా ముందు ఉంచి, ఆయన లొంగిపోవడంలో వచ్చే ప్రాముఖ్యత, స్వాధీనం చేసిన ఆయుధాల వివరాలు, మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ సభ్యుల గురించి డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా వివరించనున్నారు. ఈ సంఘటన తెలంగాణలోని మావోయిస్టు ఉద్యమానికి పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. గతంలో, అనేక మంది కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, ఆరోగ్య సమస్యలు, పార్టీ అంతర్గత విభజనలు వంటి కారణాలతో ఇప్పటికే ఎంతోమంది సరెండర్ అయ్యారు. తాజాగా బర్సే దేవా కూడా పోలీసుల ఎదుట లొంగిపోయిన తరువాత, పార్టీ వ్యూహాలపై తీవ్ర ప్రభావం పడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. మావోయిస్టు ఉద్యమం ఇప్పటి వరకు చూసుకున్న వ్యూహాలను సరిచూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది.

# రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ

**తహసీల్దార్ హెచ్.అన్నాజీ రావు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జనవరి 2:**మండలంలోని జీకే వీధి పంచాయతీ పరిధిలోని కంపుమాను పాకలు గ్రామంలో రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముద్రతో ముద్రితమైన ఈ కొత్త పాస్‌పుస్తకాలను జీకే వీధి తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు కూటమి నాయకులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతుల భూసంబంధిత హక్కులను పరిరక్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేస్తోందని తెలిపారు. రైతులు తమ భూముల వివరాలను సక్రమంగా పరిశీలించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పోత్తూరు కొండలరావు,



జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, వీఆర్వో, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం ।అనకాపల్లి। అల్లూరి జిల్లా

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు ఆర్థిక భరోసా

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా చెక్కులు పంపిణీ**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 2 :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధితులకు ఆర్థిక భరోసా ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడి నిజమని మరోసారి రుజువైంది. ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమైన సమాజం, సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పలువురు నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే మనిషి ఉల్లాసంగా, ఉత్సాహంగా జీవిస్తూ జీవితాన్ని సాఫల్యం చేసుకోగలడని వారు అన్నారు.

కుటుంబంలో ఒక్కరికి అనారోగ్యం కలిగినా, దాని ప్రభావం మొత్తం కుటుంబంపై పడుతుందని, ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఒత్తిడి ఎదురవుతుందని తెలిసిన నాయకత్వం తమ బాధ్యతగా బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తోందని తెలిపారు. “మీకు కష్టం ఎదురైతే మీ కుటుంబానికి పెద్ద కొడుకుగా ఉంటాం” అనే మాటను నిలబెట్టుకుంటూ, హాస్పిటల్ ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మహాభక్తుల జయలలిత,



కేరాఫ్ పీసపాటి తిరు వెంగల మద్యాన్ కి రూ.లక్ష 23వేల, 249లు, కలిసేట్టి కనకారావుకి రూ. 84 వేల,986లు మొత్తం చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, వార్డు అధ్యక్షులు అరుణ్ కుమార్, సురేష్, ఎలమంచిలి ప్రసాద్తో పాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ సేవలు కొనసాగుతాయని నాయకులు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

# గోపాలపట్నంలో ‘డిన్నర్ విత్ ఆఫీసర్స్ అండ్ క్యాడర్’ కార్యక్రమం



**ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు చేయాలి**

**ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 2 :** పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని గోపాలపట్నంలో ఉన్న నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం సాయంత్రం ‘డిన్నర్ విత్ ఆఫీసర్స్ అండ్ క్యాడర్’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలో ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా 89, 92వ వార్డుల సచివాలయ సిబ్బంది, క్యాడర్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడిన గణబాబు సచివాలయ వ్యవస్థ ప్రభుత్వానికి ప్రజలతో ఉన్న ప్రధాన అనుసంధానమని పేర్కొన్నారు. అందువల్ల సచివాలయ సిబ్బంది పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కచ్చితమైన చర్యలు చేపట్టాలని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకూడదని ఆయన సూచించారు. అన్ని ప్రభుత్వ పథకాలపై విడుదలైన జీవోలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వార్డు స్థాయిలో ఎదురయ్యే శానిటేషన్, వాటర్ సప్లై, ఇతర మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, స్పెషల్ ఆఫీసర్ (పి4) మాధవి, 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, గోపాలపట్నం సీఐ సన్యాసినాయుడు, ట్రాఫిక్ సీఐ సురేష్, డీఈ వీరయ్య పాల్గొన్నారు. అలాగే పిఏసిఎస్ చైర్మన్, 89వ వార్డు టీడీపీ అధ్యక్షులు బొడ్డేటి విజయ్, 92వ వార్డు టీడీపీ ఇంచార్జ్ దాడి రమేష్ నాయుడు, పొన్నాడ రమణరావు, కానక కుమార్, కంపర ఆనంద్, మూర్తి పట్నాయక్, తులసిరామ్, దాడి సురేష్, జయశంకర్, పిడుగు మంగ లక్ష్మి, నాయుడు, గవ్వ భాస్కర్, కవిత తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కూటమి నాయకులు, రెవెన్యూ శాఖ అధికారులు, జివిఎంసీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, బూత్ స్థాయి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సమావేశం ద్వారా ప్రజాసేవలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ క్యాడర్ సమన్వయంతో పనిచేస్తేనే పాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని స్పష్టమైందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# సినీ రంగంలో టాలెంట్‌కు తోడు అదృష్టం అవసరం

**విశాఖ దక్షిణ ఎమ్మెల్యే సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 02 :**సినీ రంగంలో రాణించాలంటే ప్రతిభతో పాటు అదృష్టం కూడా తోడవ్వాలని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నిర్మాత సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. వైజాగ్ ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖ పౌర గ్రంథాలయంలో 2025లో విడుదలైన ‘కన్యాకుమారి’ చిత్రం ఉచిత ప్రదర్శనతో పాటు చిత్ర నటీనటులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను సినీ రంగంపై ఉన్న అభిరుచితో పలు చిత్రాలను నిర్మించానని తెలిపారు. ప్రస్తుతం సినీ రంగంలో ఉన్నత స్థా యిలో ఉన్న పలువురు దర్శకులు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు తాను సహాయ సహ కారాలు అందించానని పేర్కొన్నారు. ప్రతిభ ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, అయితే సినీ రంగంలో మాత్రం అదృష్టం కూడా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సందేశాత్మక చిత్రాలను ఉచితంగా ప్రదర్శిస్తూ సినిమా టేకింగ్, సినిమా నిర్మాణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైజాగ్ ఫిలిం సొసైటీని ఆయన అభినందించారు.రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి మాట్లాడుతూ, ఉత్తరాంధ్రకు చెం దిన అంశాలను ‘కన్యాకుమారి’ చిత్రంలో అద్భు తంగా ఆవిష్కరించారని అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ప్రతిభావంతులైన కళాకారులు ఎంతోమంది ఉన్నప్పటికీ వారికి తగిన అవ కాశాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిత్ర దర్శకుడు అట్టాడ సృజన్‌ను, రచయితగా ఆయన ప్రతిభను కొనియాడారు. పట్టుదలతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చని చెప్పారు.

ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు అట్టాడ సృజన్, హీరో శ్రీ చరణ్, హీరోయిన్ గీత సైనిని అతిథులు ఘనంగా సత్కరించి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో వైజాగ్ ఫిలిమ్స్ సొసైటీ అధ్య క్షుడు ఏ.కాశీ విశ్వేశ్వరరావు, కార్యదర్శి నరవ ప్రకాశరావు, నిర్వాహక కార్యదర్శి బి.చిన్నా రావు, ఆర్.శివకుమార్, ఉపాధ్యక్షురాలు ఉషారాణి, కోశాధికారి హుస్సేన్, రచయిత మేడా మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నేతల చేతులు మీదుగా “పెన్ పవర్“ క్యాలెండర్ ఆవిష్కరణ



**సమస్యలను వెలికి తీసి వాటి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్న పెన్ పవర్ దిన పత్రిక పై ప్రశంసలు.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 02.** అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో వైసిపి కార్యాలయం వద్ద 2026 పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా జరిగాయి. అల్లూరి జిల్లా వైసిపి జేసెస్ కోఆర్డినేటర్ అరబీరు జగబందు, సర్పంచులు ఎంపిటిసిల చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా వైసిపి జేసిఎస్ కోఆర్డినేటర్ జగబందు మాట్లాడుతూ.. పెన్ పవర్ పత్రిక ప్రజాసమస్యలు వెలికితీయటంలో, వాటి పరిష్కారానికి కృషి చేయడంలో ఎప్పుడు ముందుంటుందన్నారు. గిరిజన ప్రాంతంలో పెన్ పవర్ న్యూస్ ప్రజల పక్షాన గొంతుకగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పెన్ పవర్ న్యూస్ యాజమాన్యానికి, పాఠకులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాకవరం సర్పంచ్ వంతాల గంగాధర్, కుమడ సర్పంచ్ భాస్కర్ రావు, మాజీ ఎంపిటిసి గాసిరావు, వైసీపీ నేతలు అర్జున్, బుద్ధ, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కుమడ పంచాయతీ మారుమూల పాఠశాలలకు ఆకస్మిక తనిఖీలు



**చీపురుగొంది, డెంగగూడ, పిట్టగెడ్డ, కేందుగూడ, కిముదుపుట్టు పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు.**

**పాఠశాలల భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన.**

**మండల విద్యాశాఖఅధికారి కోడా కృష్ణమూర్తి.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 02.**

మండలంలో మారుమూల కుమడ పంచాయతీ ఎంపీపీఎస్ చీపురుగొంది, ఎంపీపీఎస్ కెందుగూడ, జిపిఎస్ కిముదుపుట్టు, ఎంపీపీఎస్ పిట్టగెడ్డ, ఎంపీపీఎస్ డెంగగూడ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన పాత్రికేయులకు తెలిపిన వివరాల ప్రకారం.. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థులకు అందుతున్న విద్యాపై ఆరా తీశారు. సామర్థ్యాలను, ఎఫ్ఎల్ఎన్, తరల్ రోజువారి కార్యక్రమాలు, సాధన పుస్తకాలను క్రమం తప్పకుండా చేయాలని ఆయన ఆయాపాఠశాల ఉపాధ్యాయులకు ఆదేశించారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన చేసి మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలన చేసి క్రమం తప్పకుండా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ఫిర్యాదు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆయన సూచించారు. పలు పాఠశాలల్లో పూర్తి స్థాయిగా విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల భవనం లేని పాఠశాలలపై నివేదిక తయారు చేసి జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లనునట్లు ఆయన అన్నారు. పాఠశాల భవనం లేని పాఠశాలలో మంజూరు కాబడిన పాఠశాల భవన నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేసామని విద్యాశాఖ అధికారి అన్నారు. కొన్ని పాఠశాలకు భవన నిర్మాణ పనులకు చర్యలు చేపడుతున్నామన్నారు. రహదారి రోడ్లు సౌకర్యంలేని కిముదుపుట్టు, చీపురుగొంది, డెంగగూడ, పిట్టగెడ్డ పాఠశాలలను అతి కష్టం మీద రాళ్లు రప్పలు వాగులు ఎక్కి ప్రమాదకరమైన కొండల దాటి ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో ప్రయాణం చేసి పాఠశాలలను తనిఖీ నిర్వహించారు.

# పెన్ పవర్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఎంపీపీ బోయిన కుమారి, వైసీపీ మండల అధ్యక్షుడు గిరిప్రసాద్**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జనవరి 2:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల ఎంపీపీ బోయిన కుమారి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్‌లు పెన్ పవర్ పత్రికా యాజమాన్యం ముద్రించిన 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనతికాలంలోనే ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న పెన్ పవర్ పత్రికా విలేకరులను, యాజమాన్యాన్ని అభినందించారు. భవిష్యత్తులో కూడా పెన్ పవర్ పత్రిక మరింత ప్రగతి సాధించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని ఆకాంక్షించారు.

## బాల్య వివాహాలను నిర్మూలించే బాధ్యత అందరిపై ఉంది



**దక్షిణ పెన్ పవర్ జనవరి 2**:జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు.
అల్లిపురం నేరెళ్ల కోనేరు అంగన్వాడి కేంద్రంలో బాల్యవివాహాలు నిషేధం అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ
బాల్య వివాహం సాంఘిక దురాచారమని చెప్పారు. 18 సంవత్సరాల వయస్సు నిండకుండా బాలికలకు ఎట్టి పరిస్థితుల్లో వివాహం చేయరాదని తెలిపారు. ప్రతి బాలిక ఒక రోల్ మోడల్గా ఎదగాలని, పురుషులతో సమాన అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. మంచి భవిష్యత్ కోసం బాలికలు బాగా చదవాలన్నారు.
ప్రభుత్వం ఉచిత విద్య,భోజ న, వసతి ఏర్పాటు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని బాలికలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.
బాలికలకు జీవితంలో మంచి భవిష్యత్ ను ఇచ్చేది విద్య మాత్రమేనని చెప్పారు. ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే బాగా చదువుకోవాలన్నారు.
బాల్య వివాహ రహిత సమాజమే లక్ష్యంగా అందరు కృషి చేయాలన్నారు. బాలికలు తమ హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవ్వాన్నారు.
బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందన్నారు.
శారీరకంగా, మానసికంగా ఎదుగుదల వచ్చాక వివాహాలు చేసుకోవాలని సూచించారు. ఎవరైన వేధింపులకు గురి చేస్తే 1098 హెల్ప్ను నంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ లక్ష్మి, అంగన్వాడి టీచర్లు లక్ష్మీ మంగరాజు, టీ.పార్వతి, మహిళా పోలీసులు హైమ, వరలక్ష్మి, ఏఎన్ఎం లు ప్రభావతి, విజయలక్ష్మి, సుందరికాంతం, కే. అప్పారావు ,కే.కృష్ణ వై ఆది బాబు, సిపిఐ బుజ్జి, అంగన్వాడి ఆయ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన శుభాకాంక్షలు తెలిపిన పోస్టల్ సిబ్బంది.



**గుమ్మలక్ష్మీపురం జనవరి 02 పెన్ పవర్.** పార్వతీపురం మన్యం జిల్లా పోస్టల్ డిపార్ట్మెంట్ డివిజనల్ అధికారి సూపర్డెంట్ బాబురావు,అసిస్టెంట్ సూపర్డెంట్ ఎం సత్య నారాయణ,హెడ్ కోటర్ అసిస్టెంట్ మురళి పోస్టల్ పేమెంట్ బ్యాంకు మేనేజర్,కు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్న పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది.ఈ మేరకు సూపర్డెంట్ బాబురావు మాట్లాడుతూ.పోస్టల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని.సమస్త అభివృద్ధికోసం ప్రతి ఒక్క ఉద్యోగి సహాయ సహకారాలతో నూతన ఆర్థిక వ్యవస్థలో 2.0 భాగంగా పోస్టల్ పథకాలు ఇన్సూరెన్స్ బెనిఫిట్స్ ప్రతి సామాన్య ప్రజలకు అందేలా చూడాలని వారు భవిష్యత్తు విద్య,ఆరోగ్యం మౌలిక అభివృద్ధి అందేలా చేరవేస్తూ ప్రతి పల్లెకు నూరుశాతం సంపూర్ణ పొదుపు గ్రామాలుగా చేయాలనేదే మన లక్ష్యం అలాగే మనందరి బాధ్యత కూడా అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ క్రాంతి ఎస్.పి.ఎం,కురుపాం ఎస్.ఓ పేకర్ వై.శ్రీనివాసరావు,కురుపాం ఎస్.ఓ పరిధి ఊయక తిరుపతిరావు.,బి.పి.ఎం. రేగిడి,లక్ష్మణరావు బిపిఎం,బి మౌనిక బి.పి.ఎం,ఉపేంద్ర రామారావు,బి.కర్ణ,శ్రీలత,గౌరీ శంకర్,పువ్వల దేవి,బి పవిత్ర,ఏ.బి.పి.ఏం లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పుస్తకం.

* రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిడి చేసిన ప్రభుత్వ విప్.తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం జనవరి 02 పెన్ పవర్.**రైతులకు శుభవార్త అందిస్తున్న కూటమి ప్రభుత్వం,పాత ఇబ్బందులకు చెక్ పెట్టి నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్.రాష్ట్రంలోని రైతులు భూ హక్కుల విషయంలో ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా తొలగించే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,ఆర్థిక ఇబ్బందుల నుంచి రైతులను కాపాడటమే లక్ష్యంగా నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నట్లు తెలిపారు.కురుపాం మండలం డి.బారామణి గ్రామంలో శుక్రవారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.గతంలో ఉన్న లోపాలు,సాంకేతిక సమస్యలను సవరించి ప్రభుత్వ రాజముద్ర,క్యూఆర్ కోడ్తో కూడిన కొత్త పాస్ పుస్తకాలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు.నేటి నుంచి 9వ తేదీ వరకు నిరంతరాయంగా పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమం ద్వారా రైతులకు భూ హక్కులపై స్పష్టత ఏర్పడి,రుణాలు పొందడంలో,ప్రభుత్వ పథకాలు మరియు వినియోగించుకోవడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని అన్నారు.రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి,సబ్ కలెక్టర్ జగన్నాథ్,ఎంపీడీవో ఉమామహేశ్వరి,ఎమ్మార్వో జయ,ఏఎంసి మాజీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్,స్థానిక సర్పంచ్ నాగేశ్వరావు తదితర అధికారులు,కూటమి ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుడు ఠాగూర్ మరణం బాధాకరం

* మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికునిగా విధుల పట్ల మంచి గుర్తింపు.
* జగన్నాథం (ఠాగూర్) భౌతిక దేహాన్ని నివాళులర్పించిన మండల ఎంపీడీవో, పంచాయతీ అభివృద్ధి అధికారి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 02.**మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికుడుగా విధులు నిర్వహిస్తున్న కిముడు జగన్నాథం (ఠాగూర్) గత ఐదు రోజులుగా తీవ్రమైన అనారోగ్యం గురై గురువారం రాత్రి మృతి చెందాడు. కించాయిపుట్టు గ్రామ పంచాయతీ పరిధి, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గత 15ఏళ్ళుగా పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తూ అందరికీ సుపరిచితుడు, మంచివాడుగా గుర్తింపు పొందాడు. చాలీచాలని వేతనముతో ఎండకి వర్షానికి చలికి తెల్లవారు 5 గంటల నుండి మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనులు చేసే వానిగా జగన్నాథం గుర్తింపు పొందాడు. ఆరోగ్యం బాగు లేకపోయినా తన పని తాను చేసుకుంటూ ఉండేవాడు. ఠాగూర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మండల అభివృద్ధి అధికారి ధర్మారావు, పంచాయతీ అభివృద్ధి అధికారి, సింహాచలం మృతుని స్వగ్రామమైన కొండపడ వెళ్లి ( జగన్నాథం) ఠాగూర్ భౌతిక దేహాన్ని నివాళులర్పించారు. ఏనుగురాయి పంచాయతీ కొండపడ గ్రామంలో జగన్నాథం మృతదేహాన్ని కుటుంబ సభ్యులు దహన సంస్కారాలు నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్న జగన్నాథం మరణం పట్ల ప్రభుత్వం స్పందించి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.



## కష్టంలో తోడుగా నిలిచిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

**బాలికకు మెరుగైన వైద్యం అందేలా కృషి**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 2:**అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం దారకొండ పంచాయతీ పరిధిలోని పెట్రాయి గ్రామానికి చెందిన కొర్ర దేవి (8) అనే బాలికకు ప్రమాదవశాత్తు గాయాలు కావడంతో, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఆమె కుటుంబానికి అండగా నిలిచారు.ఇంట్లో చలి మంట ఏర్పాటు చేసిన సమయంలో జరిగిన ప్రమాదంలో బాలికకు గాయాలు కావడంతో విషయం తెలుసుకున్న దారకొండ ప్రాంత ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఆమె స్వగృహానికి చేరుకుని పండ్లు, బ్రెడ్తో పాటు తాత్కాలిక ఖర్చుల నిమిత్తం రూ.1000 నగదును అందజేశారు. అలాగే కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయానికి ఎప్పుడైనా సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు.బాలికకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులతో సంప్రదించి, అంబులెన్స్ ద్వారా చింతపల్లికి తరలించారు.ఈ కార్యక్రమంలో దారకొండ ప్రాంత ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెత్తరహిత గ్రామాల లక్ష్యంతో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్



**ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 2:**గ్రామాలను సంపూర్ణంగా పరిశుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు గూడెం కొత్తవీధి మండలంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) రమణబాబు తెలిపారు.ఈ ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్లో భాగంగా శుక్రవారం రింతాడ గ్రామపంచాయతీ పరిధిలోని ఏబులం,దుచ్చరపాలెం గ్రామాల్లో చేపట్టిన చెత్త కుప్పల తొలగింపు, రోడ్ల ఇరువైపులా పెరిగిన తుప్పలు తొలగింపు పనులను ఎంపీడీవో రమణబాబు,సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవో జగదీష్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్కుమార్, ఉప సర్పంచ్ సోమేశ్కుమార్, పెసా గ్రామ కమిటీ కార్యదర్శి కృష్ణ, కూటమి నాయకుడు సత్యనారాయణ పాల్గొని క్లాప్ మిత్రుల సహకారంతో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు.రానున్న గ్రామసభలో చెత్తరహిత గ్రామాలుగా ప్రకటించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి అరుణ్కుమార్ తెలిపారు. ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన గ్రామాలను సాధించవచ్చని పేర్కొంటూ గ్రామ ప్రజలందరూ సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు.

# అయినాడలో రైతు పాసుబుక్కులు పంపిణీ

**పద్మనాభం, పెన్ పవర్, జనవరి 02 :**మండలంలోని అయినాడ గ్రామంలో రైతులకు వారి భూమికి సంబంధించిన పట్టా పాస్ బుక్కు లు 375 మందికి గ్రామ రెవెన్యూ సదస్సులో పద్మనాభం తాసిల్దార్ కే ఆనందరావు శుక్ర వారం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఏర్పా టు చేసిన గ్రామ రెవెన్యూ సదస్సులో భాగంగా ఈ కార్యక్రమాన్ని మండలంలోని అయినాడ గ్రామంలో స్థానిక తాసిల్దార్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరె క్టర్ లీలావతి మండల భీమిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పి జగన్నాథం టిడి పి పార్టీ అధ్య క్షులు కే రమణ మాజీ జడ్పిటిసి కె దామోదర్ రావు పాల్గొని పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో టిడిపి మాజే అధ్యక్షుల కే నగేష్ కుమార్ స్థానిక నాయకులు ఎం శివ తదితరులు పాల్గొన్నారు.




## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పోస్టల్ సిబ్బంది.



**గుమ్మలక్ష్మీపురం జనవరి 02 పెన్ పవర్.** పార్వతీపురం మన్యం జిల్లా పోస్టల్ డిపార్ట్మెంట్ డివిజనల్ అధికారి సూపర్డెంట్ బాబురావు,అసిస్టెంట్ సూపర్డెంట్ ఎం సత్య నారాయణ,హెడ్ కోటర్ అసిస్టెంట్ మురళి పోస్టల్ పేమెంట్ బ్యాంకు మేనేజర్,కు గురువారం నాడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్న పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది.ఈ మేరకు సూపర్డెంట్ బాబురావు మాట్లాడుతూ.పోస్టల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఉద్యోగస్తులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని.సమస్త అభివృద్ధికోసం ప్రతి ఒక్క ఉద్యోగి సహాయ సహకారాలతో నూతన ఆర్థిక వ్యవస్థలో 2.0 భాగంగా పోస్టల్ పథకాలు ఇన్సూరెన్స్ బెనిఫిట్స్ ప్రతి సామాన్య ప్రజలకు అందేలా చూడాలని వారు భవిష్యత్తు విద్య,ఆరోగ్యం మౌలిక అభివృద్ధి అందేలా చేరవేస్తూ ప్రతి పల్లెకు నూరుశాతం సంపూర్ణ పొదుపు గ్రామాలుగా చేయాలనేదే మన లక్ష్యం అలాగే మనందరి బాధ్యత కూడా అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ క్రాంతి ఎస్.పి.ఎం,కురుపాం ఎస్.ఓ పేకర్ వై.శ్రీనివాసరావు,కురుపాం ఎస్.ఓ పరిధి ఊయక తిరుపతిరావు.,బి.పి.ఎం. రేగిడి,లక్ష్మణరావు బిపిఎం,బి మౌనిక బి.పి.ఎం,ఉపేంద్ర రామారావు,బి.కర్ణ,శ్రీలత,గౌరీ శంకర్,పువ్వల దేవి,బి పవిత్ర,ఏ.బి.పి.ఏం లు పాల్గొన్నారు.

## దుచ్చరపాలెంలో ప్రత్యేక శానిటైజేషన్ పనులు

పరిశీలించిన రీసోర్స్‌పర్సన్ బ్రహ్మజీ పడాల్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జనవరి 2**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ పంచాయతీ పరిధిలోని దుచ్చరపాలెం గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త నిర్వహణపై ప్రత్యేక శానిటైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని తడిపొడి చెత్త నిర్వహణ రీసోర్స్‌పర్సన్ సాగిన బ్రహ్మజీ పడాల్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్తను పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పంచాయతీ సిబ్బందికి అందజేయాలని సూచించారు. గ్రామాల్లో చెత్త సమస్య ఎక్కువగా ఉన్నచో వెంటనే పంచాయతీ అధికారులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిసా కమిటీ అధ్యక్షుడు సాగిన భీమేశ్వర్ పడాల్, వంతల సోమరాజు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ముల్య కుటుంబాన్ని పరామర్శించిన సయ్యారి దొన్నుదొర

* కుటుంబానికి అండగా ఉంటామని భరోసా.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 02.**మండలంలో గల పనసపుట్టు పంచాయితీ మాజీ సర్పంచ్ జనం మూల్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న అరకు అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్, విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ సియ్యారీ దొన్నుదొర శుక్రవారం ముల్యా కుటుంబానికి పరామర్శించారు. ఈ సందర్భంగా సియ్యారి దొన్నుదొర మాట్లాడుతూ.. మాజీ సర్పంచ్ ముల్య మరణం పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబానికి ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఏ కష్టం వచ్చినా తమను సంప్రదించాలని, కష్టకాలంలో ఆదుకోవడానికి పార్టీ సిద్ధంగా ఉన్నట్టు దొన్నుదొర వెల్లడించారు. ఆధైర్య పడోదని అన్ని విధంగా తోడ్పాటు అందిస్తామని భరోసా ఇచ్చారు. మూల్య కుటుంబాన్ని పరామర్శించిన వారిలో దొన్నుదొర వెంట టీడీపీ మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య), కార్యదర్శి కొంతేరి జగన్త్రాయ్, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గడ్డంగి రామమూర్తి, సర్పంచ్ లక్ష్మణ్, నాయకులు ఎం చిన్ని బాబు, వెంకటరావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

**పెద్దపేట, రంగెలిపుట్ గ్రామ లలో చెరో ఐదు లక్షల రూపాయల చొప్పున సిసి రోడ్డు నిర్మాణం.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 02.** మండలంలో గల దారెల పంచాయితీ పరిధిలో 10 లక్షలతో సిసిరోడ్డు నిర్మాణం పనులకు సర్పంచ్ పాండురంగా స్వామి, వైఎస్ఆర్సిపి నాయకులు జల్లిపల్లి జెవిఎన్ మూర్తిలు శుక్రవారం శంకుస్థాపన చేశారు. పంచాయతీ పరిధిలోని పెద్దపేట, రంగెలసింగి గ్రామాలలో చెరో 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. జిల్లా పరిషత్తు నిధులతో పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా పాండురంగాస్వామి, మూర్తి లు మాట్లాడుతూ.. గ్రామాలలో అభివృద్ధి పనులకు జిల్లా పరిషత్ నిధులు కేటాయించిన జెడ్పీ చైర్పర్సన్ సుభద్రకు ధన్యవాదాలు తెలిపారు. గిరిజన గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సుభద్రకు భవిష్యత్తులో గిరిజన గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో కీలక భూమిక పోషించాలని ఆయన ఆకాంక్షించారు. జల్లిపల్లి మూర్తి మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా సర్పంచ్ తనవాడు, మన వాడు అనే బేధం లేకుండా అవసరమున్న ప్రతి చోట జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అవసరమే ప్రాధాన్యతాంశంగా జడ్పీ చైర్పర్సన్ సుభద్ర నిధులు కేటాయిస్తున్నట్లు ఆయన చెప్పారు. సీసీ రోడ్డు నిర్మాణం పనులు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఉమ్మడి జిల్లా చైర్పర్సన్ సుభద్రకు ఆయా గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. సన్యాసిరావు, పాపారావు, రాజారావు, గౌరీ శంకర్, మాజీ ప్రెసిడెంట్ ధనుంజయ్, హనుమంతు, గోపాల్, వైస్



ప్రెసిడెంట్ మధు, పిసా కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి రైతులందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలు

**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



**భిమిలి, పెన్ పవర్, జనవరి 02 :** రైతులకు భూ హక్కుల విషయంలో పూర్తి భరో సా కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. రీసర్వే ప్రక్రియను వేగవంతం చేసి, వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి అర్హులైన రైతులం దరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలు అందజేయడ మే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

భీమిలి మండలం పెద్ద నాగమయ్యపాలెంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో రైతుల కు పట్టాదార్ పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే గంటా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, జనవరి 9వ తేదీ వరకు కొనసాగను న్న ప్రత్యేక కార్యక్రమం ద్వారా భీమిలి, ఆనంద పురం, పద్మనాభం మండలాల్లో మొత్తం 13 వేలకుపైగా పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పాత భూ హక్కు పత్రాల స్థానంలో ఎలాంటి తప్పిదాలు లేకుండా, రాజముద్రతో కూడిన కొత్త పాస్ పుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. రైతులకు భూముల పై స్పష్టమైన హక్కులు కల్పించడమే ఈ కార్యక్ర మం ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో పి. రామారావు పాల్గొన్నారు. రూ. 63.15 లక్షలతో అమ్మవార్ల ఆలయ ప్రారంభం

అదే గ్రామంలో పోలమాంబ, భూలోకమ్మ, రమణమ్మ, దుర్గాలమ్మ అమ్మవార్ల ఆలయాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం ప్రారం భించారు. దివీస్ సీఎస్ఆర్ నిధులు రూ. 63.15 లక్షలతో ఆలయాన్ని నిర్మించినట్లు ఆయన తెలి పారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, రేషన్ డిపో, సచివాలయం, అట వీ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సహకారంతో పాటు దివీస్ సహాయం తీసుకుని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గాడు వెంకటప్ప డు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, సరగడ అప్పారావు, పరశురామ్, పొ ట్నూరి రామ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# 38 ఏళ్ల నిరంతర సమాజ సేవకు గుర్తింపు






**నందవరపు సోములుకు "సమాజ మానవతా" పురస్కారం ప్రదానం**

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 2 :** గ్రేటర్ విశాఖపట్నం, 92వ వార్డు, పద్మనాభనగర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు నందవరపు సోములుకి గోపాలపట్నం కళా సేవా పీఠం ఆధ్వర్యంలో "సమాజ మానవతా" పురస్కారం ఘనంగా ప్రదానం చేశారు. గోపాలపట్నంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ సత్కారం జరిగింది.

ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు మాట్లాడుతూ నందవరపు సోములు విద్యార్థి దశ నుంచే సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, నేటి వరకు అదే అంకితభావంతో కొనసాగుతున్నారని ప్రశంసించారు. ఆయన నాయకత్వంలో యువజన సంఘాలు, మహిళా సేవా సంఘాలు అనేక స్వచ్ఛంద కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా స్ఫూర్తిని నింపారని తెలిపారు.

మొక్కలు నాటే కార్యక్రమాలు, మొక్కల పంపిణీ, జల సంరక్షణ, ఇంకుడు గుంతల నిర్మాణం, ఎయిడ్స్ వ్యాధి నివారణ ఉద్యమం, అక్షర జ్యోతి కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశు భ్రత వంటి అనేక కార్యక్రమాలతో పాటు దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం నందవరపు సోములు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రజలను భాగస్వాములను చేస్తూ గడచిన 38 సంవత్సరాలుగా సమాజ సేవకే తన జీవితాన్ని అంకితం చేయడం విశేషమని, నేటి యువతకు ఆయన ఆదర్శప్రాయుడని అన్నారు.

సంస్థ అధ్యక్షులు గౌరపల్లి బంగార్రాజు మాట్లాడుతూ, నందవరపు సోములు చూపిన మార్గం నేటి యువతకు మార్గదర్శకమని, సమాజంలో సానుకూల మార్పులకు ఆయన బాట అనుసరణీయమని వ్యాఖ్యానించారు.

మాజీ అధ్యక్షులు గౌరకల రామదాసు మాట్లాడుతూ 38 ఏళ్లపాటు అదే పట్టుదలతో సమాజ సేవలో కొనసాగడం అరుదైన విషయమని, జిల్లాలోనే కాక రాష్ట్ర స్థాయిలోనూ అలాంటి సేవకులు చాలా కొద్దిమందేనని అభిప్రాయపడ్డారు.

ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ, సమాజ సేవలో 38 వసంతాలు పూర్తి చేసి 39వ వసంతంలో అడుగుపెట్టిన సందర్భంలో ఈ పురస్కారం మరింత ప్రేరణనిస్తుందని, అనేక అవరోధాలను అధిగమిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు సాధించడం ఆయనకే సాధ్యమైందని అన్నారు.

ప్రధాన కార్యదర్శి కొంతం నూక రాజేశ్వరరావు మాట్లాడుతూ నందవరపు సోములు సేవలను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు అనేక స్వచ్ఛంద సంస్థలు ఇప్పటివరకు 35కు పైగా పురస్కారాలతో సత్కరించాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు, కీర్తి ప్రతిష్టలు అందుకోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు మిద్దె అప్పారావు, వై. రమణరావు, అల్లు నారాయణరావు, ఎన్.వి. నరసింహం, నన్నపనేని మల్లికా చౌదరి, కంపర రాజ్యలక్ష్మి, బి. చలపతిరావు, ఎం.ఎన్.వి. శ్రీనివాస్, కంపర కోటేశ్వరరావు, మామిడి రామకృష్ణ, కొమ్మాది వెంకట్రావు తదితరులు పాల్గొని నందవరపు సోములు చేసిన సేవలను కొనియాడారు.

అలాగే దుర్గా మల్లేశ్వర ప్రసాద్, ఏ. సూర్యచంద్రరావు, సి.హెచ్. అప్పలరాజు, ఏ. విశ్వేశ్వరరావు, ఏ.ఎస్.ఆర్. కిషోర్, వల్లూరి జగదీష్ చంద్రశేఖర్, ముదపాక శివ, ఎన్. ప్రకాష్ రావు, కె. పెంటయ్య, టి. వెంకటరమణ, పి. శ్రీనివాసరాజు, పి. ప్రకాష్, బి. రమేష్, బి. ప్రసాద్, ఆర్. గణేష్, కె.ఏ. నాయుడు, కె. నాగలక్ష్మి, డి. ప్రమీల రాణి, వి. ఆశారాయులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కార్యక్రమం చివరగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి ఆనందోత్సాహాలతో ముగించారు.

# కాలుష్యం, కబ్జాల నుంచి కాలువలు, చెరువులను కాపాడుకుందాం

**శృంగవరపుకోటలో పర్యావరణ న్యాయ అవగాహన సదస్సు**



**శృంగవరపుకోట, పెన్ పవర్, జనవరి 02 :** ప్రకృతి, పర్యావరణ పరిరక్షణే భవిష్యత్ తరాల రక్షణ అని పర్యావరణవేత్త, న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ పేర్కొన్నారు. కాలుష్యం, అక్రమ కబ్జాల నుంచి కాలువలు, చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. "ప్రకృతిని కాపాడుకుందాం భవిష్యత్తును రక్షించుకుందాం" అనే నినాదంతో పర్యావరణ న్యాయ అక్షరాస్యత, సమాజరక్షణ అంశంపై శృంగవరపుకోటలోని స్థానిక ఎ.వి.యన్. జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ న్యాయ సేవా సంస్థ, ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవా సంస్థ, విజయనగరం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవల కమిటీ (ఎం.ఎల్.ఎస్.సి.) మరియు గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జీఈఓ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. సదస్సును కళాశాల డైరెక్టర్ అరిగి దేముడు ప్రారంభిస్తూ మాట్లాడుతూ, ప్రకృతిని కాలుష్యం నుంచి కాపాడుకోకపోతే మానవ జీవన మనుగడే ప్రమాదంలో పడుతుందన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. వరలక్ష్మి చెట్ల పెంపకం, సామాజిక అటవీ విస్తరణ అవసరాన్ని వివరించారు.

ప్రధాన వక్త బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ ప్లాస్టిక్, పాలిథిన్ సంచుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందన్నారు. చెరువులు, సహజ జలవనరుల పరిరక్షణ రాజ్యాంగంలోని ఆర్టికల్ 48(ఎ) ప్రకారం ప్రభుత్వ బాధ్యతగా, ఆర్టికల్ 51(ఎ)(జి) ప్రకారం పౌరుల ప్రాథమిక విధిగా పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986, నీటి (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం 1974, చిత్తడి నేలల (సంరక్షణ, నిర్వహణ) నిబంధనలు2017 వంటి చట్టాలు చెరువుల రక్షణకు దోహదపడతాయని తెలిపారు. జాతీయ జల విధానం 2012 ప్రకారం చెరువులు వంటి నీటి వనరులను ఆక్రమించకూడదని, మళ్లించకూడదని స్పష్టం చేస్తుందన్నారు.

అయితే చట్టాల అమలులో నిర్లక్ష్యం, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం, అక్రమ కబ్జాల వల్ల చెరువులు, పంట కాలువలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయితీ సిబ్బంది తడి, పొడి చెత్తను వేరుచేయకుండా పంట కాలువలు, చెరువుల్లో డంపింగ్ చేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబెట్టడం వల్ల వాయు, జల, భూ కాలుష్యం పెరుగుతోందన్నారు. కలుషిత నీటితో సాగు చేసిన పంటలు మానవులు, ఇతర జీవుల ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని హెచ్చరించారు.

శృంగవరపుకోట, కొత్తూరు, భర్తాపురం, భవానీనగర్, సీతంపేట, పోతనాపల్లి, ధర్మవరం, బొద్దాం, కళ్ళెంపూడి, నరవ తదితర ప్రాంతాల్లో చెరువులు, పంట కాలువల్లో చెత్తను వేయడం, అక్రమ ఆక్రమణలు జరుగుతున్నాయనే నివేదికలు ఉన్నాయని తెలిపారు. విశాఖ రహదారి నుంచి కొత్తూరు వరకు ప్రధాన పంట కాలువలు ఆక్రమణకు గురయ్యాయని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు చెరువు సంఘాలు ఉద్యమాత్మకంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల జోక్యంతో జరిగే అక్రమాలను అడ్డుకోవాలంటే ప్రభుత్వం ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయాలని, ప్రజల భాగస్వామ్యంతో జలవనరుల పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవల కమిటీ సూపరిండెంట్ కె. శ్రీనివాసరావు, కళాశాల డైరెక్టర్లు ఎ. రమేష్ నాయుడు, సాయి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. సత్యవేణి, అధ్యాపకురాలు కె. రమణి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఉచితంగా మొక్కలు పంపిణీ చేయగా, పర్యావరణ పరిరక్షణ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రాణభద్రత

- ప్రహ్లాదపురంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం
- వాహనదారులకు ట్రాఫిక్ సీఐ సురేష్ సూచనలు సలహాలు




**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 2 :** విశాఖ నగరంలో పెరుగుతున్న రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గోపాలపట్నం ట్రాఫిక్ సీఐ సురేష్ సూచించారు. ప్రహ్లాదపురం వద్ద నిర్వహించిన వాహనదారుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అతివేగం మరియు అజాగ్రత్త వల్ల అమాయకుల ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాహనదారులు పాటించాల్సిన ముఖ్యమైన నియమాలను సీఐ వివరించారు. ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా వెనుక కూర్చునే వ్యక్తి కూడా తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ ప్రమాద సమయంలో ప్రాణరక్షణ కవచంలా పనిచేస్తుందని చెప్పారు.

అలాగే వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు అవసరమైన ధృవీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, సూచిక బోర్డులను తప్పనిసరిగా పాటించాలని, అలా చేస్తే రహదారి ప్రమాదాలను సుమారు 90 శాతం వరకు తగ్గించవచ్చని తెలిపారు. అలాగే బిఆర్టిఎస్ మధ్య రోడ్డులో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, భారీ వాహనాలకు ప్రవేశం లేదని స్పష్టం చేశారు. కార్యక్రమం అనంతరం నిబంధనలు పాటించని పలువురు వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేకుండా, హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు జరిమానాలు విధించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొని వాహనదారులకు సహకరించారు. రహదారి భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ట్రాఫిక్ పోలీసులు పిలుపునిచ్చారు.

# అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి భరోసా

- కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 2 :** పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ అకాలంగా మృతి చెందిన సిబ్బంది కుటుంబాలకు అండగా నిలవడంలో అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ మరోసారి తన మానవత్వాన్ని చాటుకుంది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ముంచింగిపుట్టు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ 2021లో అనారోగ్యంతో మృతి చెందిన చీమల చెల్లయ్య సేవలను గుర్తించిన జిల్లా పోలీసు యంత్రాంగం, ఆయన కుటుంబానికి కారుణ్య నియామకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించింది.

మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ కుమారుడు చీమల చంద్రశేఖర్కు కారుణ్య నియామక పద్ధతిలో అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్గా ఉద్యోగాన్ని మంజూరు చేస్తూ, ఇందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను జిల్లా ఎస్పీ గురువారం స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ చంద్రశేఖర్‌తో మాట్లాడుతూ ఉద్యోగంలో చేరే మొదటి రోజున చూపే ఉత్సాహం, క్రమశిక్షణ, అంకితభావాన్ని పదవీ విరమణ వరకు కొనసాగించాలని సూచించారు.

సమాజంలో పోలీసు శాఖకు ఉన్న గౌరవాన్ని కాపాడే విధంగా విధులు నిర్వర్తించాలని, బాధ్యతలు, నైతిక విలువలు, వృత్తి పట్ల గౌరవం కలిగి ఉండాలని హితవు పలికారు. తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ కుటుంబాన్ని గౌరవప్రదంగా ముందుకు నడిపించాలని సూచించారు. తండ్రి మృతి అనంతరం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమ కుటుంబానికి జిల్లా ఎస్పీ గారి చొరవతో ఉద్యోగం లభించడం పట్ల చంద్రశేఖర్ భావోద్వేగానికి లోనయ్యారు. తమ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించినందుకు ఎస్పీకి కృతజ్ఞతలు తెలుపుతూ, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకొస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఓ సి.హెచ్.తిలక్ బాబు, సీనియర్ అసిస్టెంట్ బీమాబాయితో పాటు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రబొమ్మల పంచాయతీలో పేకాట శిబిరం పై పోలీసులు పేకాట శిబిరంపై దాడిదాడి

సబ్ ఇన్ స్పెక్టర్ :-వీరబాబు



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 2 :-** చింతపల్లి మండలం ఎర్రబొమ్మల పంచాయతీలో గుట్టు చప్పుడు కాకుండా పేకాటలు నిర్వహిస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకు శుక్రవారం మెరుపు దాడులు నిర్వహించారు. అక్రమ జూదాలకు ఆడేవారికి పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. పోలీస్ సిబ్బంది పేకాట శిబిరాలపై దాడులు చేసి 5 మనసులు అదుపులో తీసుకున్నారు ఈ దాడుల్లో ద్విచక్ర వాహనాలు, రూ.6120- నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై వీరబాబు మాట్లాడుతూ రాబోయే సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని కోడిపందాలు, పేకాటలు, ఇతర జూదాలు నిర్వహిస్తే ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి శాంతియుతంగా పండుగలను జరుపుకోవాలని సూచించారు. ఈ దాడి లో పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారిని ఎంపీ,ఎమ్మెల్యే,మాజీఎమ్మెల్యేలకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు






**మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ, సర్పంచులు**

**చింతపల్లి పెన్ పవర్ జనవరి2:-** చింతపల్లి ఎంపీపీ కొరాబు అనుష దేవి, చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పాడేరు శాసన సభ్యులు, మత్స్యరాస విశ్వేశ్వరరాజు, అరుకు ఎంపీ గుమ్మా తనూజ రాణి, జిల్లా కలెక్టర్, దినేష్ కుమార్,పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారిణి, పాడేరు మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి లను కలసి శుభాకాంక్షలు తెలిపారు. మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండలం చౌడుపల్లి ఎంపీటీసీ మీనా కుమారి, చౌడుపల్లి సర్పంచ్, కో ఆప్షన్ సభ్యులు నాజర్ వల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఘన నివాళి కమ్యూనిస్టు ఉద్యమ యోధుడి ఏ.బి. బర్ధన్ కి




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 02** :భారత కమ్యూనిస్టు ఉద్యమంలో అగ్రగామిగా నిలిచిన ప్రముఖ నేత, అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి, భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఏ.బి. బర్ధన్ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ కార్మిక వర్గం, వామపక్ష శ్రేణులు ఘన నివాళులు అర్పిస్తున్నాయి.విద్యార్థి ఉద్యమం తో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఏ.బి. బర్ధన్, తక్కువ వయసులోనే శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజాసేవలో తన ముద్ర వేశారు. అనంత రం ఏఐటీయూసీ ప్రధాన కార్యద ర్శిగా, సీపీఐ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి దేశవ్యా ప్తంగా కార్మిక, రైతు, ప్రజా ఉద్యమాలకు దిశా నిర్దేశం చేశారు.అలసటలేని ఉద్యమకారుడిగా, ప్రజానాయకుడిగా, ట్రేడ్ యూనియన్ నాయకు డిగా గుర్తింపు పొందిన బర్ధన్, సిద్ధాంతపరంగా కట్టుబాట్లు కలిగిన ఆలోచనావేత్తగా,నిబద్ధ రచ యితగా, ప్రభావ వంతమైన వక్తగా కూడా విశేష గౌరవం సంపా దించారు. వామపక్ష ఐక్యతే తన రాజకీయ జీవితం యొక్క కేంద్ర బిందువుగా భావించిన ఆయన, ప్రజాస్వామ్యం, లౌకికత, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరా టం చేశారు.

కామ్రేడ్ ఏ.బి. బర్ధన్ వారసత్వం నేటికీ వామ పక్ష ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తోందని విశాఖ జిల్లా ఏఐటీయూసీ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి జి.ఎస్.జే. అచ్చుతరావు ఒక ప్రకటనలో తెలి పారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బర్ధన్ చూపిన మార్గం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

## దత్తత గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక సేవా శిబిరం

ప్రిన్సిపల్ డాక్టర్:- ఎం విజయ భారతి




**చింతపల్లి పెన్ పవర్ జనవరి 2 :-**చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బి3,4ఆధ్వర్యంలో ఈనెల 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు పెండ్లిమామిడి, మరియు చౌటపాడు దత్తత గ్రామాలలో ప్రత్యేక సేవా శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయ భారతి తెలిపారు. శుక్రవారం మొదటి రోజు ప్రత్యేక సేవా శిబిరాన్ని ప్రారంభించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రత్యేక కార్యక్రమాలు గురించి శిక్షణ తరగతలు నిర్వహించడం జరిగింది. ఈ ఏడు రోజులు వివిధ కార్యక్రమాలు దత్తత గ్రామంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు జగదీష్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి యువతి యువకులు తమ వంతు కృషి చేసి విద్యార్థులు దత్తత గ్రామంలో పలు కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకమని తెలిపి వారికి తమ వంతు తోడుగా ఉంటామని యువత పెడదారికి ఎక్కువగా మక్కువ చూపుతున్నారని వాటినుండి దూరంగా ఉండి సమాజా శ్రేయస్సుకు పాటుపడాలని మంచిమార్గంఅలవర్చుకోవాలని తెలిపారు. అలాగే కళాశాల యూనిట్ 1,2 పీవోలు మాట్లాడుతూ విద్యార్థులువిద్యనుఅభ్యసించడం తోపాటు సామాజిక సేవ దృక్పథం కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గ్రామ పెద్దలు అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పూర్ణా రావు, నాగేశ్వరరావు ఎన్ఎస్ఎస్ వాలంటీలు పాల్గొన్నారు.

## వేటమామిడిలో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ..




**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్ 02:** అడ్డతీగల మండలం వేటమామిడి పంచాయతీ బండ కొండ గ్రామానికి సంబంధించి పట్టాదార్ పాస్ పుస్తకాలు శుక్రవారం గ్రామ సచివాలయంలో పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈ. స్వప్న కుమారి పాల్గొన్నారు. అడ్డతీగల తాసిల్దార్ దొరకయ్య 15 మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. స్వప్న కుమారి మాట్లాడుతూ రెవెన్యూ సేవలో ఎలాంటి లోపాలు లేకుండా, చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, గత ప్రభుత్వ హయాంలో పట్టాదారు పాస్ పుస్తకాల్లో లబ్ధిదారుల ఫోటోలు బదులు ప్రభుత్వ పెద్దల ఫోటోలు ఉండేవని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ సేవలు ఎలాంటి అలసత్వం లేకుండా చేస్తున్నట్టు బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు ప్రభుత్వ రాజముద్రతో మంజూరు చేయడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వంలో ఎటువంటి అవకాతవకలకు అవకాశం ఉండదని, ప్రభుత్వానికి సంబంధించి ప్రతి విషయము ప్రజల మధ్య పరిష్కారానికి అడుగులు వేస్తోందని, ఇదే కూటమి ప్రభుత్వ గొప్పతనం అని స్వప్న కుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పనిసరిగా యూరియా కార్డులు వినియోగించాలి-ఏడీఏ శ్రీనివాస్



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 2:** రైతులకు వ్యవసాయ శాఖ పంపిణీ చేసిన యూరియా కార్డులన్నీ ఎరువుల దుకాణాల్లోనూ, సొసైటీలోనూ, రైతు సేవ కేంద్రాల్లోనూ వినియోగించి వాటి ఆధారంగానే రైతుకి యూరియా ఇవ్వాలని ఏడిఏ గరిమెళ్ల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం సబ్ డివిజన్ డీలర్లందరికీ జగ్గంపేట వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఎ శ్రీనివాస్ మాట్లాడుతూ కొంతమంది డీలర్లు యూరియా కార్డు వాడటం లేదని తద్వారా కొంత దుర్వినియోగం అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆ విధంగా గమనిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. యూరియాకి ప్రత్యామ్నాయంగా నానో యూరియా, పశువుల పెంట, సేంద్రియ ఎరువులు వినియోగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జగ్గంపేట ఏవో ఎస్.నరసింహం, సబ్ డివిజన్ మండల వ్యవసాయాధికారులు, డీలర్స్ పాల్గొన్నారు.

## ఏజెన్సీలో వ్యాపారస్తులు, చిన్న పరిశ్రమల యజమానులు

# తప్పనిసరిగా ఉద్యం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్

**రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 2:**ఏజెన్సీ ప్రాంతాల్లో వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు, చిన్న పరిశ్రమల యజమానులు తప్పనిసరిగా ఉద్యమ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ స్పష్టం చేశారు.

శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో అన్ని మండలాలకు చెందిన వెలుగు ఏపీఎంలు, ఏపీ ఐవోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.వ్యాపారస్తులు, మినీ పరిశ్రమల యజమానులు ఉద్యోగం ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సందరరేగా స్మరణ్ రాజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యాపారస్తులు, చిన్న పరిశ్రమలకు అనేక ప్రయోజనాలు అందించేందుకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. కమర్షియల్ వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. 2027 నాటికి కమర్షియల్ వ్యాపారాలకు ఉద్యోగం రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా అమలు చేయనున్నట్లు వెల్లడించారు.ఉద్యమ్ రిజిస్ట్రేషన్ కోసం బ్యాంక్ ఖాతా సంఖ్య, ఈ-కేవైసీ వివరాలు, పెట్టుబడి సమాచారం, ఉద్యోగుల సంఖ్య, వ్యాపార రకం, భాగస్వామ్య వివరాలు, కంపెనీ సమాచారం, ఆధార్ కార్డుతో లింక్ చేసిన మొబైల్ నెంబర్, ఈమెయిల్ ఐడీ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ పూర్తిగా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ద్వారానే చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

పంచాయతీ పరిధిలోనూ వ్యాపారస్తులు సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకునేలా తగిన చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పుగోదావరి జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సూర్యప్రకాష్, యాంకర్ రామరాజు, వెలుగు ఏపీఎంలు అప్పారావు, జి.కిషోర్, ఆదినారాయణ, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామసభలను సద్వినియోగం చేసుకోండి




-జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ

**ఏలూరు జనవరి 2 పెన్ పవర్:** రీ-సర్వే అనంతరం రాజముద్రతో ముద్రితమైన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు హెచ్ జె.అభిషేక్ గౌడ అన్నారు.పెదపాడు మండలం పాతముప్పర్రు గ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం ఈదులగుంట గ్రామానికి సంబంధించిన రీ-సర్వే అనంతరం రాజముద్రతో ముద్రితమైన కొత్త 95 పట్టాదారు పాసు పుస్తకాలను జిల్లా జాయింటు కలెక్టరు రైతులకు అందజేశారు.ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ రీ-సర్వే అనంతరం రాజముద్రతో ముద్రితమైన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో మొదటివిడతగా 1256 పాసు పుస్తకాలు వచ్చాయని, ఈదులగుంట గ్రామానికి ఈ రోజు 95 పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతులు భూహక్కులను మరింత భద్రపరిచే సమగ్రమైన సంస్కరణాత్మక తొలి అడుగని జిల్లా జాయింటు కలెక్టరు అభివరి?ంచారు. రాజముద్ర పాసు పుస్తకాలు ద్వారా ప్రతి రైతు భూమి వివరాలు స్పష్టంగా తప్పుల్లేకుండా, భవిష్యత్తు తరాలకు కూడా విశ్వసనీయమైన శాశ్వత రికార్డులుగా అందుబాటులో ఉండేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రీ -సర్వే ద్వారా గ్రామాలు వారీగా భూసర్వే, భూమి సరిహద్దులు పునఃస్థాపన, రికార్డులు సరిదిద్దడం పూర్తి చేసి, ఇప్పుడు అందిస్తున్న కొత్త పాసు పుస్తకాలు ప్రత్యక్ష వెబ్ల్యాండు డేటా ఆధారంగా తప్పుల్లేకుండా ముద్రించబడ్డాయన్నారు. ఈ రికార్డులు స్పష్టంగా ఉండడం వల్ల భూవివాదాలు తగ్గి, వారసత్వ బదిలీలు, మ్యూటేషన్లు, రిజిస్ట్రేషన్లు సులభంగా, పారదర్శకంగా జరగడానికి అవకాశాలు మెరుగు పడతాయని తెలిపారు. ప్రస్తుతం అందిస్తున్న కొత్త పాసు పుస్తకాలుపై రాష్ట్ర రాజముద్ర ముద్రించబడడం ద్వారా ఇవి ప్రభుత్వానికి అధిక ృత భూహక్కులు పత్రాలుగా మరింత ప్రామాణికత పొందాయని అన్నారు. ప్రతి పాసు పుస్తకంలో క్యూఆర్ కోడ్ కల్పించడం ద్వారా రైతు భూమి వివరాలు ఆన్‌లైన్ లో తక్షణమే ధ ృవీకరించుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఏ.క ృష?జ్యోతి, రీ- సర్వే డిప్యూటీ తహశీల్దారు వి.రామారావు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, సన్న, చిన్నకారు రైతులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో భూసిగూడెంలో భారీ అగ్నిప్రమాదం

**బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎస్టీ కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి**



**రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 28 :** రంపచోడవరం మండలం భూసిగూడెం గ్రామానికి చెందిన బచ్చేలా సత్యవతి నివాసంలో కరెంట్ తీగ తగలడంతో తీవ్ర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం సంభవించడంతో ఇంట్లో ఉన్న సమస్త వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి.

ఈ అగ్నిప్రమాదంలో ఇంటి సామగ్రి, ఆహార ధాన్యాలు, టీవీలు, బీరువాలు, దుస్తులు, కుట్టు మిషన్‌తో పాటు విలువైన వస్తువులన్నీ భస్మమయ్యాయి. అలాగే ఇంటికి సమీపంలో ఉన్న మరో ఇల్లు కూడా అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనతో బాధిత కుటుంబం నివాసం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది.ఈ విషయం తెలిసిన వెంటనే ఆంధ్రప్రదేశ్ ఎస్.టి. కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి తక్షణమే స్పందించి భూసిగూడెం గ్రామాన్ని సందర్శించారు. అగ్నిప్రమాద బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

బాధిత కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ బియ్యం, కూరగాయలు తదితర నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందరరేగా కుటుంబానికి ధైర్యం చెబుతూ, ప్రభుత్వం ద్వారా వారికి నివాస గ ృహం మంజూరు అయ్యేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్న వివాదమే ప్రాణం తీసిందా..

మద్యం మత్తులో వ్యక్తి దారుణ హత్య



**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 2 :**నూతన సంవత్సర వేడుకలు ఒక కుటుంబానికి విషాదాన్ని మిగిల్చాయి. చిన్నపాటి వివాదం కొట్లాటకు దారి తీసి, తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విమాన్‌నగర్‌లో చోటుచేసుకుంది. మైలపల్లి దిలీప్‌కుమార్ (39) సెంట్రింగ్ పనులు చేస్తూ భార్య చంద్రకళ, ఒక పాపతో కలిసి నివాసం ఉంటున్నాడు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన స్నేహితులు దారపు రమణ, తార బాలరాజు (అలియాస్ ఆటో బాలరాజు) లతో కలిసి విమాన్‌నగర్ సమీపంలోని రైల్వే అండర్‌పాస్ వద్ద మద్యం సేవించేందుకు వెళ్లాడు. అక్కడ ముగ్గురూ కలిసి మద్యం సేవించారు. కొద్దిసేపటి తరువాత రమణ, బాలరాజు అక్కడి నుంచి ఇంటికి తిరిగి వెళ్లగా, దిలీప్‌కుమార్ మాత్రం అక్కడే ఉండిపోయాడు. గంటకు పైగా అతడు ఇంటికి రాకపోవడంతో తిరిగి అక్కడికి వెళ్లి చూడగా, దిలీప్‌కుమార్ తలకు బలమైన గాయాలతో రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో పడి ఉండటం గమనించారు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎయిర్‌పోర్ట్ సీఐ వి.శంకర నారాయణ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. క్లూస్ టీం ఆధారాలు సేకరించింది. తీవ్రంగా గాయపడిన దిలీప్‌కుమార్‌ను చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

మృతుడి భార్య చంద్రిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించిన అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్త్రాలు ధరించాలి

* క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వాసు రాజు




**పెన్ పవర్, ఉంగుటూరు । జనవరి 2:**ప్రతి ఇంటా స్వదేశీ చేనేత వస్త్రాలు ధరించాలనే లక్ష్యంతో ప్రజలు ముందుకు రావాలని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పొత్తూరి కృష్ణంరాజు (వాసు రాజు) పిలుపునిచ్చారు. దేశీయ వస్తువులను వినియోగంలోకి తీసుకురావడం ద్వారా స్వావలంబనతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని ఆయన అన్నారు.

ఈ నెల 3, 4 తేదీలలో నారాయణపురం లయన్స్ ఆడిటోరియంలో హస్తకళచేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహించనున్నట్లు శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా చేనేత చీరలు, వస్త్రాలు, ఎనర్జీ క్రిస్టల్స్, డైమండ్స్ వంటి వస్తువులు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంటాయని చెప్పారు.

ఈ సందర్భంగా నియోజవర్గ బీజేపీ కన్వీనర్ శరణాల మాలతీరాణి మాట్లాడుతూ, చేనేత అనేది భారతీయ సంస్కృతికి, దేశీయ కళలకు ప్రతీక అని అన్నారు. చేనేత కళాకారుల అద్భుతమైన సృష్టిని ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించి కొనుగోలు చేయడం ద్వారా వారికి ఆర్థికంగా తోడ్పాటు అందించడమే కాకుండా, ఆరోగ్యకరమైన వస్త్రధారణకు మార్గం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాటి సత్యనారాయణ, అడపా శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేసే విషయం నాణ్యత రాజీ పడకూడదు. ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 02.**తాడేపల్లిగూడెం మండలం జగన్నాధపురం ఎమ్ జి ఎన్ ఆర్ ఇ జీ ఎస్ కోటి 72 లక్షల నిధులతో రోడ్డు పనులు నిమిత్తం నవాబ్ పాలెం, కొత్తూరు జగన్నాధపురం అప్పారావుపేట మీదుగా పట్టింపాలెం వరకు రోడ్డు పనులను ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టిశ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం అధికారులకు రోడ్ కాంట్రాక్టరకు రోడ్డు వేసే పనిలో నాణ్యత విషయంలో రాజీ పడకూడదు అని చూసిచ్చారు. వచ్చే సంక్రాంతి పండుగ లోపు తాడేపల్లిగూడెం లో ఉన్న రోడ్ పనులు పూర్తి చెయ్యాలి అని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి:**కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమం సమతుల్యంగా సాగుతూ అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ఈ పాలన విధానానికి ప్రజలు ఆకర్షితులవుతూ కూటమి వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు.ఆత్రేయపురం మండలం కుమ్మరిగూడేనికి చెందిన 50 శాలివాహన కుటుంబాలు వాడపల్లి దేవస్థానం పాలకమండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు నేతృత్వంలో శుక్రవారం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమక్షంలో పసుపు కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కొత్తగా చేరిన సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముళ్లపూడి భాస్కరరావు, కుసంపూడి రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద శిబిరం ఏర్పాటు




**సీతానగరం, పెన్ పవర్, జనవరి 2:**శ్రీ విజయ ఆయుర్వేద భాండార్ నందు ఆధ్వర్యంలో సీతానగరం మండలంలో ఆదివారం కాటవరం గ్రామంలో పంచాయతీ ఆఫీస్ పక్కన మోకాళ్ల నొప్పులు నడుము నొప్పులు సయాటీకా, స్పాండిలైటిస్, ఫైల్స్ మూలసంఖ సోరియాసిస్ చర్మవ్యాధులు చుండ్రు జుట్టు రాలిపోవుట మధుమేహం షుగర్ వంటి వాటికి అన్ని రకముల వ్యాధులతో ఆయుర్వేద మందులు ఉచితంగా ఇవ్వబడును అని తెలిపారు. మండలంలో ఉన్న ప్రజల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## అంధ విభిన్న ప్రతిభావంతులకు జిల్లా స్థాయి ఆటల పోటీలు



* ప్రపంచ బ్రెయిలీ డే సందర్భంగా కాకినాడలో నిర్వహణ

**కాకినాడ, పెన్ పవర్, జనవరి 2 :**ఈ నెల 04న ప్రపంచ బ్రెయిలీ డే సందర్భంగా, 217వ లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అంధ విభిన్న ప్రతిభావంతుల కోసం జిల్లా స్థాయి ఆటల పోటీలను శుక్రవారం కాకినాడ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్ (ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్)లో ఉదయం 10 గంటల నుంచి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, ట్రైనీ కలెక్టర్ మనీషా, స్పెషల్ బ్రాంచ్ అదనపు ఎస్పీ సత్యనారాయణ, కాకినాడ మునిసిపల్ కమిషనర్ సత్యనారాయణ, జిల్లా ఖజానా శాఖాధికారి గణేష్, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏవి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అలాగే ఈగల్ టీం ప్రతినిధులు, వివిధ అంధ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కాకినాడ, తూర్పు గోదావరి, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల నుంచి సుమారు 150 మంది అంధ విద్యార్థులు, 50 మంది అంధ ఉద్యోగులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.ఈ పోటీల్లో 100 మీటర్లు, 50 మీటర్ల రన్నింగ్, తగ్ ఆఫ్ వార్, చెస్, క్రికెట్ వంటి క్రీడలను నిర్వహించారు. విజేతలకు జనవరి 4, 2026న లూయిస్ బ్రెయిలీ జన్మదినోత్సవ కార్యక్రమంలో గౌరవ అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఆదిత్య యూనివర్శిటీలో ఆరంభ్ ప్రీ-ఇన్‌క్యుబేషన్ ప్రోగ్రామ్



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 2:**గండేపల్లి మండలం సూరంపాలెం : ఆదిత్య యూనివర్శిటీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీ) మరియు ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ) ఆధ్వర్యంలో "ఆరంభ్" ప్రీ–ఇన్‌క్యుబేషన్ ప్రోగ్రామ్ జనవరి 2, 2026న ఘనంగా ప్రారంభమైనట్లు డిప్యూటీ ప్రో. ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం జనవరి 2 నుంచి 10 వరకు ఎనిమిది రోజుల పాటు జరగనుంది. విద్యార్థి ఆవిష్కర్తలను రిఫైన్ చేయడం, వాలి డేట్ చేయడం, బిల్డింగ్ చేయడం ద్వారా వారి వర్కింగ్ ప్రోటోటైప్‌లను మెరుగుపరచడానికి రూపొందించిన ఈ ప్రోగ్రామ్ నిపుణుల మెంటరింగ్, హ్యాండ్స్–ఆన్ మార్గదర్శకత్వం అందిస్తుంది. ఆలోచనలను వాలిడేట్ చేయడం, బిజినెస్ మోడల్స్‌ను బలోపేతం చేయడం, ఆవిష్కరణలను ఇన్‌క్యుబేషన్ రెడీ స్టార్టప్‌లుగా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చాందినీ చందన, చైర్ ఉమెన్, సీఐఐ. నల్లమిల్లి శ్రీ హర్ష, హెడ్ ఆఫ్ మార్కెటింగ్, వాధ్వని ఫౌండేషన్ పాల్గొన్నారు. ఈ ప్రోగ్రామ్‌లో 20కు పైగా బృందాలు పాల్గొంటున్నాయి. 15కు పైగా సెషన్స్, 10కు పైగా స్పీకర్లు ద్వారా విద్యార్థులకు వర్క్‌స్పేస్, మెంటరింగ్, టెక్నికల్ సపోర్ట్, ప్రోటోటైపింగ్, ఐపీఆర్ అవగాహన మరియు ఇన్‌క్యుబేషన్ పాత్‌వే వంటి ప్రయోజనాలు అందించబడుతున్నాయి.ఈ కార్యక్రమం విద్యార్థులలో వ్యవస్థాపకత ఆలోచనను పెంపొందించి, వారి ఆవిష్కరణలను వాస్తవిక స్టార్టప్‌లుగా మార్చేందుకు దోహదపడుతుంది.ఈ సందర్భంగా డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, "ఆరంభ్ ప్రోగ్రామ్ విద్యార్థులకు తమ ఆలోచనలను ప్రోటోటైప్‌లుగా మార్చి, ఇన్‌క్యుబేషన్ రెడీ స్టార్టప్‌లుగా అభివృద్ధి చేసే అద్భుతమైన వేదిక. ఈడీసీ మరియు ఐఐసీ మద్దతుతో మా విద్యార్థులు ఆవిష్కరణల రంగంలో మరిన్ని మైలురాళ్లు సాధిస్తారని ఆశిస్తున్నాం" అని తెలిపారు.ఆదిత్య యూనివర్శిటీ భవిష్యత్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి, విద్యార్థులలో వ్యవస్థాపకత ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎమ్. శ్రీనివాస రెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ల డా. రమేష్ ఆదిరెడ్డి, డా. రవి తంగజన్ , డీన్ డా. సంజీవ్ రావు, అసోసియేట్ డింగ్ డా. రాజేష్, కోఆర్డినేటర్ చరణ్ సంజీవ్, కళ్యాణ్ చక్రవర్తి, ఫ్యాకల్టీ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీ లో గెస్ట్ లెక్చర్



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 2:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్శిటీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో గెస్ట్ లెక్చర్ నిర్వహించబడిన ట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నై కు చెందిన పవర్ ట్రైన్ డెవలప్మెంట్ (ఎలక్ట్రిక్ వెహికల్ ), డిప్యూటీ మేనేజర్ జి.ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో ప్రేమ్ కుమార్ పాల్గొని "ఎలక్ట్రికల్ వెహికల్స్ ఏ విధంగా డిజైన్ చేయాలి ,వాటిలో వుండే కాంపోనెంట్స్ ,వర్కింగ్ ఆపరేషన్ ,ఎలక్ట్రికల్ వెహికల్స్ ఇండస్ట్రీకి వెళ్లాలంటే ఎటువంటి స్కిల్స్ అవసరం అనే అంశం పై అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఈ ఉపన్యాసం లో ఎలక్ట్రికల్ బస్సెస్ మరియు ట్రక్స్ కమర్షియల్ వెహికల్స్ ఫెర్ఫామెన్స్ మరియు ఎఫిషియన్సీ టార్గెట్స్ అనే విషయం పై విద్యార్థులకు వివరిస్తూ వాటి ఉపయోగాల గురించి విశ్లేషించారు. ఈ సందర్భంగా ఇ.ఇ.ఇ విభాగాధిపతి డాక్టర్ వి .శ్రీనివాసరావు అతిథి ని పరిచయం చేస్తూ సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ప్రో చాన్సలర్ డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, వైస్ చాన్సలర్ డా. ఎం. బి. శ్రీనివాస్ ప్రో వైస్ ఛాన్సలర్లు డా. ఎస్. రమా శ్రీ మరియు డా. ఆదిరెడ్డి. రమేష్ , రిజిస్ట్రార్ డా. జి. సురేష్ మరియు ద్వితీయ తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి మునిరత్నం నాయుడు కి సత్కారం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జనవరి**

రాకా కల్చరల్ అసోసియేషన్ ఎస్పీబాలు సాంస్కృతిక మందిరం లో నూతన సంవత్సర సందర్భంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, ఉపకులపతి అయిన మునిరత్నం నాయుడు ని ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. "రాకా" సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు డాక్టర్ కంటే వీరన్న చౌదరి , ప్రధాన కార్యదర్శి జివి రమణ కోశాధికారి సూరపురెడ్డి తాతారావు సత్కరించారు. రాజమహేంద్రవరంలో త్వరితగతిన తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధికి అధికారులు, ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ప్రజల సహకారం కూడా అనివార్యమని ఉపకులపతి ఆశాభావం వ్యక్తం చేశారు. పూర్తి అనుభవం గల ఉపకులపతి ద్వారానే సాధ్యపడుతుందని రాకా అధ్యక్షులు డాక్టర్ కంటే వీరన్న చౌదరి గారు అభిప్రాయపడ్డారు. తెలుగును బ్రతికిద్దాం తెలుగు వాడిగా గర్వపడదాం అన్న నినాదంతో పొట్టి శ్రీరాములు కన్నకలలు నేరవేర్చుకోవాలని అభిప్రాయపడ్డారు.

## కాకినాడ నగర సుందరీకరణకు చర్యలు

* జగన్నాధపురంకొటిపల్లి బస్టాండ్ టాయిలెట్లు త్వరలో వినియోగంలోకి
* ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ పెన్ పవర్, జనవరి 2:**కాకినాడ నగర సుందరీకరణలో భాగంగా జగన్నాధపురం, కొటిపల్లి బస్టాండ్ వైపు ఉన్న ప్రజా టాయిలెట్లను త్వరలో వినియోగంలోకి తీసుకురావాలని నగర పాలక సంస్థ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ తెలిపారు.

శుక్రవారం ఉదయం బాహ్య పర్యటనలో భాగంగా ఆయన జగన్నాధపురంలో రెండు వంతెనల మధ్య ఉన్న ఖాళీ ప్రాంతాన్ని సందర్శించి పరిశుభ్రత నిర్వహణ పనులను స్వయంగా పరిశీలించారు.ఈ ప్రాంతం అపరిశుభ్రంగా ఉండటం, తుప్పలు అధికంగా పెరిగిపోవడంతో నగర సుందరీకరణలో భాగంగా శుభ్రపరిచే పనులు ప్రారంభించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా 30వ డివిజన్ సచివాలయం 'బి' ప్రాంగణంలో ఉన్న టాయిలెట్లు, అలాగే జగన్నాధ పురంకొటిపల్లి బస్టాండ్ వద్ద ఉన్న ప్రజా టాయిలెట్లను తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఇన్‌చార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ,నగర ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో సమయం గడిపేలా రెండు వంతెనల మధ్య ఖాళీ ప్రాంగణాన్ని సుందరీకరణ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో ఈ నెలాఖరులో ప్రతిష్టాత్మకంగా బోటు రేసింగ్ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, ఈఈ కనకరావు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ధర్మాజీ, సత్తిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పొగాకు రైతుగా రామకృష్ణ



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 2.** మండలంలోని వాదాలకుంట గ్రామానికి చెందిన ఆచంట రామకృష్ణ జాతీయ ఉత్తమ పొగాకు రైతు అవార్డు అందుకున్నారు. ఇందుకు సంబంధించి గుంటూరులో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్య అతిథి బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విషవ శ్రీ, గుంటూరుపొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ చేతులు మీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు రామకృష్ణ తెలిపారు. గోపాలపురం వేలంకేంద్రం పరిధిలో ఉన్న ఈ రైతు నాణ్యమైన వర్జీనియా పొగాకును పండిస్తూ మిగిలిన రైతులకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ ఐ డైరెక్టర్, బెంగుళూరు డైరెక్టర్ ఆఫ్ ఆక్షన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రామకృష్ణ ఈ అవార్డును అందుకోవడం పట్ల మెట్ట ప్రాంతంలోని రైతాంగం తో పాటు, గోపాలపురం వేలం కేంద్రం అధికారులు, పరిధిలోని రైతులు అభినందనలు తెలిపారు.

## వైభవంగా దర్శిపర్రు పుంతలో ముసలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ప్రారంభం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 02.**పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పెంటపాడు మండలం దర్శిపురం గ్రామంలో బుధవారం గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ పుంతలో ముసలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి ఐదు రోజులు పాటు ఈ జాతర మహోత్సవానికి ప్రభుత్వ విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ వలవల బాబ్జి బిజెపి నియోజకవర్గం ఇంచార్జ్ ఈతకోట తాతాజీ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు దర్శిపాడు గ్రామ ప్రజలపై ఉండి పాడి పంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాదాపు మూడు తరాల పైబడి పుంతలో ముసలమ్మ అమ్మవారు గ్రామంలో వెలిశారని అప్పటినుండి గ్రామ దేవతగా అమ్మవారిని కొలుస్తున్నామని తెలిపారు అదే విధంగా 28 సంవత్సరాలుగా ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పడి ప్రతి జనవరి ఒకటో తేదీన అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభిస్తామని ఐదు రోజులపాటు జరిగే జాతర మహోత్సవాలు నియోజకవర్గ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మగా అమ్మవారికి ప్రాచుర్యం ఉందని తెలిపారు. ఐదు రోజులపాటు సాంస్కృతిక కళ నృత్య కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు ఈ ఐదు రోజులపాటు జరిగే జాతర మహోత్సవ కార్యక్రమాలకు దాదాపు పది లక్షల వరకు ఖర్చు పెడతామని తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఒకే మాట మీద నిలబడి అమ్మవారి జాతర మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా జరిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

